మంగళవారం
19- 08- 2025
విజయనగరం : ప్రచురణ
సంపుటి : 02 సంచిక : 189
పేజీలు : 04, వెల రూ. 2రూ/
ఎడిటర్ : మజ్జి శివ కుమార్..

Published by :
Vizianagaram, Visakhapatnam, Srikakulam, Parvathipuram manyam, Anakapalli, Kurnool, Alluri, Guntur, Vijayawada, East & West Godavari,Tirupathi, Hyderabad

www.prajaswamyamtelugudaily.com

స్థాపితం : 2008

RNI No. APTEL/2008/24928
Postal Registration No. : VZM/22/2020-2022
Period of Renewal. : 01-01-2023 to 31-12-2025


# ప్రజాస్వామ్యం

తెలుగు దినపత్రిక

PRAJASWAMYAM TELUGU DAILY (ANDHRA & TELANGANA)


న్యూస్ పేపర్స్ యాజమాన్యానికి శుభవార్త



అతి తక్కువ ధరలకే బ్లాక్ అండ్ వైట్, మల్టీకలర్ దినపత్రికలు, వార పత్రికలు, పక్ష పత్రికలు మరియు మాస పత్రికలు ప్రింటింగ్ చేయబడును

ట్రాన్స్‌పోర్ట్ సదుపాయం కలదు

ఇట్లు
ప్రజాస్వామ్యం తెలుగు దినపత్రిక ప్రింటింగ్ యూనిట్

Cell : 93470 64455


## వాయుగుండంగా బలపడనున్న అల్పపీడనం

- గంటకు 50 నుంచి 60 కి.మీ వేగంతో ఈదురుగాలులు
- ఇవాళ వాయుగుండంగా బలపడనున్న అల్పపీడనం
- మంగళవారం మధ్యాహ్నానికి తీరం దాటే అవకాశం ఉందన్న ఐఎండీ
- సెలవులు ప్రకటించిన మూడు జిల్లాల కలెక్టర్లు



ఢిల్లీ : ఉత్తరాంధ్ర, దక్షిణ ఒడిశా తీరాలకు ఆనుకుని పశ్చిమ మధ్య, వాయవ్య బంగాళాఖాతంలో మరో అల్పపీడనం ఏర్పడింది. ఇది ఉత్తరాంధ్ర, దక్షిణ ఒడిశా తీరాలకు ఆనుకుని కేంద్రీకృతమైంది. ఇది పశ్చిమ, వాయవ్య దిశగా కదులుతూ ఇవాళ వాయుగుండంగా బలపడే అవకాశం ఉందని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది. మంగళవారం మధ్యాహ్నానికి దక్షిణ ఒడిశా-ఉత్తరాంధ్ర తీరాలను దాటే అవకాశం ఉందని వెల్లడించింది. అల్పపీడనం ప్రభావంతో మిగతా..2లో

## రష్యా నుంచి ముడి చమురు కొనుగోలు... భారత్‌కు అమెరికా తీవ్ర హెచ్చరిక

- భారత్ చర్య ఉక్రెయిన్ యుద్ధానికి నిధులు సమకూర్చినట్టేనని ఆరోపణ
- రష్యా, చైనాలతో భారత్ సన్నిహితంగా ఉంటోందన్న వైట్‌హౌస్ సలహాదారు
- వ్యూహాత్మక భాగస్వామిగా ఉండాలంటే అందుకు తగ్గట్టు నడుచుకోవాలని సూచన
- అమెరికా ఆరోపణలను తిప్పికొట్టిన భారత విదేశాంగ శాఖ
- అమెరికా, ఐరోపా దేశాలూ రష్యాతో వ్యాపారం చేస్తున్నాయని కౌంటర్



ఢిల్లీ : రష్యా నుంచి ముడి చమురు కొనుగోలు చేస్తున్న విషయంలో భారత్‌పై అమెరికా తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. ఈ చర్యలను తక్షణమే నిలిపివేయాలని, లేనిపక్షంలో అమెరికాతో వ్యూహాత్మక మిగతా..2లో

## కొత్త ప్రాజెక్టులకు మద్దతు ఇవ్వండి

- కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో మంత్రి లోకేశ్ భేటీ
- మంత్రికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన లోకేశ్
- ఏపీకి ఆర్థిక సాయంపై కేంద్రానికి కృతజ్ఞతలు
- రాష్ట్రంలో అభివృద్ధి పనుల పురోగతిపై వివరణ




అమరావతి : ఆంధ్రప్రదేశ్ ఐటీ, ఎలక్ట్రానిక్స్, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ తన ఢిల్లీ పర్యటనలో భాగంగా కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌తో సోమవారం మర్యాదపూర్వకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మంత్రికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.

## తెలుగు రాష్ట్రాలను వీడని వర్షాలు..

తెలుగు రాష్ట్రాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. తెలంగాణలో 3 జిల్లాలకు రెడ్ అలర్ట్, 12 జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేశారు. తీరం వెంబడి బలమైన గాలులు ఉంటాయని, మత్స్యకారులు వేటకు వెళ్లకూడదని సూచించారు.




విశాఖపట్నం, హైదరాబాద్, ఆగస్టు18: పశ్చిమమధ్య, వాయువ్య బంగాళాఖాతంలో కేంద్రీకృతమైన తీవ్ర అల్పపీడనం సోమవారం రాత్రి వాయుగుండంగా బలపడే అవకాశం ఉందని విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ వెల్లడించారు. రేపు ఉదయానికి వాయుగుండంగా దక్షిణ ఒడిశా-ఉత్తరాంధ్ర తీరాలను దాటే అవకాశం ఉందని పేర్కొన్నారు. కోస్తా తీరం వెంబడి గంటకు 40-60కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని పేర్కొన్నారు. సముద్రం అలజడిగా ఉంటుందని

## ఏపీలో నూతన బార్ పాలసీ..

# కొత్త మార్గదర్శకాలివే..

- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం కొత్త బార్ పాలసీ నిర్ణయం తీసుకుందని ఎక్సైజ్ కమిషనర్ నిశాంత్ కుమార్ తెలిపారు.
- 840 బార్లు ఏపీ వ్యాప్తంగా ఉన్నాయని.. పదిశాతం కల్లు గీత కులస్థులకు కేటాయిస్తామని పేర్కొన్నారు.
- కొత్త వారు ఈ బిజినెస్‌లోకి రావడానికి కొన్ని మార్పులు చేశామని వివరించారు.




అమరావతి, ఆగస్టు18 : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం కొత్త బార్ పాలసీ నిర్ణయం తీసుకుందని ఎక్సైజ్ కమిషనర్ నిశాంత్ కుమార్ తెలిపారు. 840 బార్లు ఏపీ వ్యాప్తంగా ఉన్నాయని.. పదిశాతం కల్లు గీత కులస్థులకు

## సీపీ రాధాకృష్ణన్‌కు మద్దతివ్వండి'

# ఖర్గేకు రాజ్‌నాథ్ ఫోన్

### ఇండియా కూటమి అభ్యర్థిపై చర్చ!

- ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో ఎన్‌డీఏ అభ్యర్థిగా సీపీ రాధాకృష్ణన్
- మద్దతు ఇవ్వాలని కోరిన రాజ్‌నాథ్ సింగ్




ఢిల్లీ : ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా సీపీ రాధాకృష్ణన్?ను ప్రకటించిన ఎన్?డీఏ ఆ ఎన్నికను ఏకగ్రీవం చేయాలని భావిస్తోంది. ఎన్?డీఏ కూటమి ఆ దిశగా ప్రయత్నాలు మొదలుపెట్టింది. ఈ మేరకు కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేకు కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ ఫోన్ చేసినట్లు సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి. ఎన్?డీఏ ఉపరాష్ట్రపతి అభ్యర్థికి మద్దతివ్వాలని ఖర్గేను రాజ్‌నాథ్ కోరినట్లు సమాచారం. రెండు సార్లు కోయంబత్తూరు నుంచి లోక్‌సభ ఎంపీగా విధులు

## మరో యుద్ధం జరగొచ్చు... అమెరికా, ఇజ్రాయెల్ దేశాలకు ఇరాన్ హెచ్చరిక!

- ఇరాన్ సుప్రీం లీడర్ ఆయతుల్లా ఖమేనీ సలహాదారు యాహ్యా రహీమ్ సఫావీ హెచ్చరిక
- బలహీనంగా ఉంటే ఈ ప్రపంచంలో నలిగిపోతామని వ్యాఖ్య
- క్షిపణి, డ్రోన్, సైబర్ దాడుల సామర్థ్యం పెంచుకోవాల్సి ఉందని వెల్లడి




## మోదీకి పుతిన్ ఫోన్

మోదీకి పుతిన్ ఫోన్ చేసిన విషయాన్ని ప్రధాన మంత్రి కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది. 2022 ఫిబ్రవరి నుంచి ఉక్రెయిన్ ఉద్రిక్తతలపై భారత వైఖరిని ప్రధాని పునరుద్ఘాటించారని, శాంతియుత తీర్మానం చేసుకోవాలని ప్రధాని సూచించారని, దీనికి సంబంధించి తాము కూడా అన్నివిధాలుగా మద్దతిస్తామని చెప్పారని తెలిపింది.




న్యూఢిల్లీ: రష్యా అధ్యక్షుడు వ్లాడిమిర్ పుతిన్ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ కి సోమవారంనాడు ఫోన్ చేశారు.

## యుద్ధాన్ని ఆపాలా వద్దా అనేది నీ చేతుల్లోనే ఉంది..




ఢిల్లీ : శ్వేత సౌధంలో సమావేశానికి ముందే ఉక్రెయిన్‌కు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ షాకిచ్చాడు. రష్యాతో శాంతి ఒప్పందం చేసుకుంటే యూరోపియన్ దేశాలు ఉక్రెయిన్‌కు నాటో తరహా భద్రతను కల్పించేందుకు సుముఖంగా ఉన్నాయనే వార్తల్ని తోసిపుచ్చారు ట్రంప్. తన ప్రత్యేక రాయబరి స్టీవ్ విట్కోఫ్ ప్రకటించిన కాసేపటికే అమెరికా అధ్యక్షుడు బాంబ్ పేల్చారు. నాటో సభ్యత్వం, క్రిమియా.. ఈ రెండిటిపై ఆశలు వదిలేసుకోవాలని జెలెన్స్కీకి ట్రంప్ సందేశం పంపారు. అంతేకాదు రష్యాతో యుద్ధాన్ని ఆపాలా కొనసాగించాలా?

## బహుజనుల అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం




- రాహుల్ గాంధీ ఇచ్చిన మాట ప్రకారం దేశంలో ఏ రాష్ట్రం చేయని పనిని తెలంగాణలో తాము చేసి చూపించామంటూ గర్వంగా చెప్పారు సీఎం.
- పక్కా ప్రణాళిక ప్రకారం శాస్త్రీయంగా కులగణన చేసి చూపించామని ధీమా వ్యక్తం చేశారు.
- కులగణన ద్వారా బహుజనుల సంఖ్య 56.33 శాతంగా ఉందని తేల్చామని తెలిపారు.

హైదరాబాద్: బహుజనుల సామ్రాజ్యాన్ని స్థాపించిన గొప్ప పోరాట యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ మహారాజ్ అని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొనియాడారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం మైనింగ్ పేరుతో ఖిలాషాపూర్ కోట చరిత్రను కాలగర్భంలో

## బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు

# గత ప్రభుత్వం చేసిన చట్టమే మనకు అడ్డంకి

- ట్యాంక్‌బండ్ సమీపంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి శంకుస్థాపన చేసిన సీఎం రేవంత్ రెడ్డి
- పాపన్నగౌడ్ చరిత్ర, స్ఫూర్తిని, కోటను చారిత్రక కట్టడాలుగా తీర్చిదిద్దాలని నిర్ణయించినట్లు వెల్లడి

హైదరాబాద్ : బహుజనుల సామ్రాజ్యాన్ని అందరికీ ఎలా అందించవచ్చో సర్దార్ సర్వాయి




పాపన్నగౌడ్ నిరూపించారని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. హైదరాబాద్‌లోని రవీంద్రభారతి వేదికగా జరిగిన పాపన్న గౌడ్ 375వ జయంతి ఉత్సవాల్లో పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ట్యాంక్?బండ్? సమీపంలో సీఎం ఆయన విగ్రహానికి శంకుస్థాపన చేశారు. పాపన్నగౌడ్ విగ్రహం తెలంగాణ సమాజానికి ఆదర్శంగా నిలబడాలని అభిలాషించారు. పాపన్నగౌడ్ కోటను గత ప్రభుత్వాలు మైనింగ్ లీజులకు ఇచ్చాయని, గతంలో ఖిలాషాపూర్ కోటను కాలగర్భంలో కలపాలని

## ఓట్ల చోరీకి " కొత్త ఆయుధం ప్రతి ఒక్కరి హక్కును కాపాడుతాం




### రెండో రోజు ఓటు అధికార్ యాత్రను ప్రారంభించి రాహుల్ గాంధీ

ఢిల్లీ : బిహార్‌లో ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణను(ఎస్?ఐఆర్?ను) ఓటు చోరీకి దొరికిన కొత్త ఆయుధంగా కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ అభివర్ణించారు. 'ఒక వ్యక్తి ఒక ఓటు' అనే హక్కును కాపాడతామంటూ హామీ ఇచ్చారు. అలాగే గత లోక్‌సభ ఎన్నికల్లో ఓటేసిన వారిని ప్రస్తుత జాబితా నుంచి తొలగించారని ఆరోపించారు. బిహార్?లో ప్రారంభించిన ఓటు అధికార్ యాత్ర ప్రారంభం సందర్భంగా ఎస్?ఐఆర్? ప్రక్రియలో పేర్లు తొలగించిన పలువురిని రాహుల్ గాంధీ కలిశారు. ఆ తర్వాత వాట్సాప్? ఛానల్?లో ఈ మేరకు పోస్ట్ చేశారు. 'ఎస్?ఐఆర్ అనేది ఓటు దొంగతనానికి కొత్త ఆయుధం.

## ఏపీలో నూతన బార్ పాలసీ.. కొత్త మార్గదర్శకాలివే..

కేటాయిస్తామని పేర్కొన్నారు. కొత్త వారు ఈ వ్యాపారంలోకి రావడానికి కొన్ని మార్పులు చేశామని వివరించారు. గతంలో బార్ లైసెన్స్ పొందాలంటే రెస్టారెంట్ లైసెన్స్ ముందే ఉండాలని.. ఈసారి ఈ నిబంధన సడలించామని చెప్పుకొచ్చారు. 15 రోజుల్లో రెస్టారెంట్ ఏర్పాటు చేసుకోవచ్చని సూచించారు. 50 వేల లోపు జనాభా ఉంటే రూ.35 లక్షల లైసెన్స్ ఫీజు ఉంటుందని వెల్లడించారు ఎక్సైజ్ కమిషనర్ నిశాంత్ కుమార్. 50 వేల నుంచి 5 లక్షల జనాభా ఉంటే రూ.55 లక్షలు లైసెన్స్ ఫీజు ఉంటుందని చెప్పారు. అలాగే 5 లక్షలపైన జనాభా ఉంటే లైసెన్స్ ఫీజ్ రూ. 75 లక్షలు ఉంటుందని ప్రకటించారు. ప్రతి ఏడాది పదిశాతం ఈ ఫీజులు పెంచుతామని వెల్లడించారు. గతంలో ఒకేసారి ఆగస్టు నెలలోపు లైసెన్స్ ఫీజు కట్టాల్సి ఉండేదని గుర్తుచేశారు. ఈసారి ఆరుసార్లుగా చెల్లింపులు జరపవచ్చని సూచించారు. గతంలో బార్లు ఉదయం 11గంటల నుంచి రాత్రి 11 గంటల వరకు ఉండేవని... ఈసారి ఉదయం 10 గంటల నుంచి రాత్రి 12 గంటల వరకు బార్లకు అనుమతి ఉంటుందని స్పష్టం చేశారు. అన్ని కేటగిరీల్లో దరఖాస్తు ఫీజు రూ.5 లక్షలుగా నిర్ణయించామని ఎక్సైజ్ కమిషనర్ నిశాంత్ కుమార్ చెప్పుకొచ్చారు. గతంలో కేటగిరీలను బట్టి రూ.7.5 లక్షల నుంచి రూ. 10 లక్షల వరకు ఉండేదని గుర్తుచేశారు. ఒక్కో బార్‌కి 27 దరఖాస్తులు గతంలోనే వచ్చాయని.. కొన్ని బార్‌లకు 131 దరఖాస్తులు వచ్చాయని స్పష్టం చేశారు. కొన్ని చోట్ల మద్యం సిండికేట్లు కొత్త వారిని రాకుండా చేసే అవకాశం ఉందని... వాటిని ఆపేందుకు కొత్త నిర్ణయాలు తీసుకున్నామని వెల్లడించారు. లైసెన్స్ ఫీజు 70 నుంచి 50 శాతానికి తగ్గాయని వివరించారు. ఇవాళ(సోమవారం) నుంచి ఈ నెల 26వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు. ఈ నెల 28వ తేదీన కలెక్టర్ లాటరీ తీసి ట్రాన్స్‌పరెంట్‌గా బార్లు కేటాయిస్తారని.. సెప్టెంబర్ 1వ తేదీ నుంచి కొత్త పాలసీ అందుబాటులోకి వస్తోందని ఎక్సైజ్ కమిషనర్ నిశాంత్ కుమార్ పేర్కొన్నారు.

## కొత్త ప్రాజెక్టులకు మద్దతు ఇవ్వండి

అనంతరం రాష్ట్రానికి సంబంధించిన పలు కీలక అంశాలపై చర్చించారు. రాష్ట్రంలో కొత్తగా ఏర్పడిన కూటమి ప్రభుత్వానికి కేంద్రం అందిస్తున్న ఆర్థిక సహకారానికి లోకేశ్ ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఆంధ్రప్రదేశ్‌లో జరుగుతున్న అభివృద్ధి పనుల పురోగతిని, ప్రభుత్వ ప్రాధాన్యతలను నిర్మలా సీతారామన్‌కు వివరించారు. రాష్ట్ర భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని తలపెట్టిన కొత్త ప్రాజెక్టులకు సంపూర్ణ సహకారం అందించాలని ఈ సందర్భంగా లోకేశ్ ఆమెను కోరారు. రాష్ట్ర అభివృద్ధికి కేంద్రం నుంచి అవసరమైన అన్ని రకాల సహాయ సహకారాలు ఎంతో కీలకమని ఆయన పేర్కొన్నారు. నారా లోకేశ్ ఇవాళ ఢిల్లీ పర్యటనలో ఫుల్ బిజీగా ఉన్నారు. ఇప్పటికే ఆయన కేంద్రమంత్రులు జై శంకర్, జేపీ నడ్డా, నితిన్ గడ్కరీలను కలిసి రాష్ట్ర ప్రాజెక్టులపై కీలక ప్రతిపాదనలు చేశారు.

## సీపీ రాధాకృష్ణన్‌కు మద్దతివ్వండి'- ఖర్గేకు రాజ్‌నాథ్ ఫోన్

నిర్వర్తించిన సీపీ రాధాకృష్ణన్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకోవాలని ఇప్పటికే విపక్షాలను నడ్డా కోరారు. మరోవైపు ఎన్?డీఏ తరఫున ఉపరాష్ట్రపతి ఎన్నికను రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ పర్యవేక్షిస్తారని తెలిసింది. పోలింగ్ ఏజెంట్‌గా పార్లమెంటరీ వ్యవహారాలశాఖ మంత్రి కిరణ్ రిజిజు వ్యవహరిస్తారని సమాచారం. సీపీ రాధాకృష్ణన్ తమిళనాడకు చెందిన వ్యక్తి కావడం వల్ల ఆ రాష్ట్రంలోని అధికార డీఎంకే నుంచి మద్దతు లభిస్తుందని బీజేపీ భావిస్తోంది. ఈ క్రమంలోనే విపక్షాలు ఎలాంటి వైఖరిని అనుసరిస్తాయన్నది ఆసక్తికరంగా మారింది.

ఉమ్మడి అభ్యర్థిపై ఇండియా నేతలు భేటీ

మరోవైపు అధికార ఎన్?డీఏ తన అభ్యర్థిగా సీపీ రాధాకృష్టన్?ను ఎంపిక చేయండతో విపక్ష ఇండియా కూటమి నేతలు కూడా తమ అభ్యర్థిని బరిలోకి దించే అంశంపై చర్చించే అవకాశం ఉంది. సోమవారం ఉదయం 10 గంటలకు రాజ్యసభ విపక్ష నేత మల్లికార్జున ఖర్గే కార్యాలయంలో కూటమి పార్లమెంటరీ పక్ష నేతలు సమావేశం కానున్నారని సంబంధిత వర్గాలు తెలిపాయి. ఇక రాజకీయేతర నేపథ్యం నుంచి వచ్చిన అభ్యర్థిని ఉమ్మడిగా బరిలోకి దించుతామని ఇండియా కూటమి నేతలు ఇప్పటికే ప్రకటించారు.

స్వాగతించిన ఎన్?డీఏ నేతలు

ఇదిలా ఉండగా, ఉపరాష్ట్ర ఎన్నికల్లో ఎన్?డీఏ అభ్యర్థిగా సీపీ రాధాకృష్ణన్‌ను ఎంపిక చేయడాన్ని కూటమి నేతలు స్వాగతించారు. సుదీర్ఘ ప్రజా జీవితంలో రాధాకృష్ణన్ అంకితభావం, వినయంతో ప్రత్యేకంగా నిలిచారని ప్రధాని నరేంద్ర మోదీ కొనియాడారు. వివిధ హోదాల్లో బాధ్యతలు నిర్వర్తిస్తున్నప్పుడు నిరంతరం సమాజసేవ, అణగారిన వర్గాలకు సాధికారత కల్పించడంపైనే దృష్టిసారించారని తెలిపారు. ఈ మేరకు సామాజిక మాధ్యమం ఎక్స్‌లో పోస్టు చేశారు. రాధాకృష్ణన్‌కు ఎంపీగా, వివిధ రాష్ట్రాలకు గవర్నర్‌గా పనిచేసిన అనుభవం ఉందని ప్రధాని తెలిపారు. ఎంపీగా ఉన్నప్పుడు పార్లమెంటులో ప్రజా సమస్యలను బలంగా వినిపించేవారని పేర్కొన్నారు. రాధాకృష్ణన్ అనుభవం ఎగువసభ గౌరవాన్ని పెంచడంతో పాటు, కొత్త మైలు రైళ్లు చేరుకోవడానికి దోహదం చేస్తుందని విశ్వసిస్తున్నానని కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఎక్స్‌లో పోస్టు చేశారు.

## మరో యుద్ధం జరగొచ్చు...
## అమెరికా, ఇజ్రాయెల్ దేశాలకు ఇరాన్ హెచ్చరిక!

ఢిల్లీ : మధ్యప్రాచ్యంలో మరోసారి ఉద్రిక్తతలు భగ్గుమన్నాయి. అమెరికా లేదా ఇజ్రాయెల్‌తో ఎప్పుడైనా మరో యుద్ధం సంభవించవచ్చని ఇరాన్ సంచలన హెచ్చరికలు జారీ చేసింది. ఇరాన్ సుప్రీం లీడర్ ఆయతుల్లా అలీ ఖమేనీకి అత్యంత కీలకమైన సైనిక సలహాదారు యాహ్యా రహీమ్ సఫావీ ఈ వ్యాఖ్యలు చేయడం ప్రాధాన్యత సంతరించుకుంది. ఇటీవలే తమ దేశంపై అమెరికా, ఇజ్రాయెల్ దాడులు చేసిన నేపథ్యంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేయడం గమనార్హం. స్థానిక మీడియాతో మాట్లాడుతూ, ఇరాన్ ప్రస్తుతం శాంతియుత పరిస్థితుల్లో లేదని, యుద్ధ వాతావరణంలోనే ఉందని సఫావీ స్పష్టం చేశారు. "మేము శాంతి ఒప్పందంలో లేము, యుద్ధ స్థితిలో ఉన్నాము. అమెరికా లేదా ఇజ్రాయెల్‌తో మాకు ఎలాంటి ఒప్పందం లేదు. మరో యుద్ధం జరగవచ్చు, ఆ తర్వాత బహుశా యుద్ధాలు ఉండకపోవచ్చు" అని ఆయన స్పష్టం చేశారు. ఈ ప్రపంచంలో బలహీనంగా ఉన్న దేశాలు నలిగిపోతాయని, అందుకే ఇరాన్ తనను తాను బలోపేతం చేసుకోవాలని ఆయన అన్నారు. రక్షణ, దాడితో పాటు దౌత్య, మీడియా, క్షిపణి, డ్రోన్, సైబర్ రంగాల్లోనూ ఇరాన్ శక్తివంతంగా మారాలని సూచించారు. "మేము సైనికులుగా అత్యంత దారుణమైన పరిస్థితులను ఊహించే ప్రణాళికలు సిద్ధం చేస్తాం" అని యాహ్యా రహీమ్ సఫావీ తెలిపారు. ఈ వేసవిలో ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ జరిపిన దాడుల తర్వాత ఈ హెచ్చరికలు వెలువడ్డాయి. జూన్‌లో ఇజ్రాయెల్ యుద్ధ విమానాలు టెహ్రాన్‌లోని ఇరాన్ రివల్యూషనరీ గార్డ్ కార్ప్స్ (ఐఆర్‌జీసీ) కమాండ్ సెంటర్లు, ఇతర స్థావరాలపై దాడులు చేశాయి. ఈ దాడులతో ఇరాన్ క్షిపణి, అణు కార్యక్రమాలకు తీవ్ర నష్టం వాటిల్లిందని ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు ప్రకటించారు. తమ దేశాన్ని నాశనం చేయాలనుకుంటున్న ఇరాన్ అణు, బాలిస్టిక్ క్షిపణి ముప్పును తొలగించేందుకే ఈ ఆపరేషన్ ప్రారంభించామని ఆయన అన్నారు. అదే సమయంలో, 'ఆపరేషన్ మిడ్‌నైట్ హ్యామర్' పేరుతో జూన్‌లో ఇరాన్‌లోని ఫోర్డో, నటాంజ్, ఇస్ఫహాన్‌లలో ఉన్న మూడు ప్రధాన అణు కేంద్రాలపై దాడులు చేసినట్లు అమెరికా రక్షణ విభాగం పెంటగాన్ కూడా ధృవీకరించింది. తాజాగా ఇరాన్ చేస్తున్న హెచ్చరికలతో మధ్యప్రాచ్యంలో మరోసారి యుద్ధ భయాలు నెలకొన్నాయి.

## మోదీకి పుతిన్ ఫోన్

ఉక్రయెన్‌పై యుద్ధాన్ని ముగించే విషయమై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో పుతిన్ గత శుక్రవారంనాడు అలస్కాలో సమావేశమైన అనంతరం మోదీకి ఫోన్ చేయడం ఇదే మొదటిసారి. మోదీకి పుతిన్ ఫోన్ చేసిన విషయాన్ని ప్రధాన మంత్రి కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది. 2022 ఫిబ్రవరి నుంచి ఉక్రెయిన్ ఉద్రిక్తతలపై భారత వైఖరిని ప్రధాని పునరుద్ఘాటించారని, శాంతియుత తీర్మానం చేసుకోవాలని సూచించారని, దీనికి సంబంధించి తాము కూడా అన్నివిధాలుగా మద్దతిస్తామని చెప్పారని తెలిపింది. ద్వైపాక్షిక సంబంధాలపై కూడా ప్రధాని మోదీ, పుతిన్ మాట్లాడున్నారని, ఎప్పటికికప్పుడు ఒకరితో ఒకరు సంప్రదింపులు సాగించాలని కూడా అనుకున్నారని పీఎంఓ తెలిపింది. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ సైతం సామాజిక మాధ్యమంలో ఈ విషయాన్ని తెలియజేశారు. 'మిత్రుడు ఫోన్ చేసి అలస్కాలో ట్రంప్‌తో జరిగిన సమావేశం వివరాలను పంచుకున్నందుకు థాంక్స్. ఉక్రెయిన్ ఉద్రిక్తతలకు శాంతియుత పరిష్కారం చేసుకోవాలని ఇండియా ఎప్పటికప్పుడు చెబుతోంది. ఇందుకు అన్నివిధాలా మా సహకారం ఉంటుంది' అని మోదీ ట్వీట్ చేశారు.

## రష్యా నుంచి ముడి చమురు కొనుగోలు...
## భారత్‌కు అమెరికా తీవ్ర హెచ్చరిక

భాగస్వామ్య హోదాపై ప్రభావం పడుతుందని వైట్‌హౌస్ వాణిజ్య సలహాదారు పీటర్ నవారో హెచ్చరించారు. అయితే, ఈ ఆరోపణలను భారత విదేశాంగ శాఖ తీవ్రంగా ఖండించింది. తమను అన్యాయంగా లక్ష్యంగా చేసుకుంటున్నారని, అమెరికా సహా ఐరోపా దేశాలు కూడా రష్యాతో ఇప్పటికీ వాణిజ్యం చేస్తున్నాయని గుర్తు చేసింది. 'ఫైనాన్షియల్ టైమ్స్' పత్రికలో రాసిన ఒక వ్యాసంలో పీటర్ నవారో ఈ వ్యాఖ్యలు చేశారు. రష్యా నుంచి భారత్ చమురు కొనడం వల్ల, పరోక్షంగా ఉక్రెయిన్‌పై మాస్కో చేస్తున్న యుద్ధానికి నిధులు సమకూరుస్తున్నట్టే అవుతుందని ఆయన ఆరోపించారు. "భారత్ ఒకే సమయంలో రష్యా, చైనాలతో సన్నిహితంగా మెలుగుతోంది. అమెరికాకు వ్యూహాత్మక భాగస్వామిగా కొనసాగాలనుకుంటే, అందుకు తగినట్టుగా భారత్ ప్రవర్తించడం మొదలుపెట్టాలి" అని ఆయన స్పష్టం చేశారు. నవారో చేసిన వ్యాఖ్యలపై భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ స్పందిస్తూ, తమ దేశ ప్రయోజనాలకు అనుగుణంగానే నిర్ణయాలు తీసుకుంటామని పేర్కొంది. కేవలం భారత్‌ను మాత్రమే లక్ష్యంగా చేసుకోవడం సరికాదని, అమెరికా, ఐరోపా సమాఖ్య దేశాలు కూడా రష్యాతో వాణిజ్య సంబంధాలను కొనసాగిస్తున్న విషయాన్ని ప్రస్తావించింది. ఈ పరిణామంతో ఇరు దేశాల మధ్య దౌత్యపరమైన విభేదాలు మరోసారి బహిర్గతమయ్యాయి. భారత్-అమెరికా మధ్య 25-29 తేదీల్లో జరగాల్సిన వాణిజ్య చర్చలు రద్దయిన తర్వాత పీటర్ నవారో ఈ వ్యాఖ్యలు చేయడం గమనార్హం. ఈ నేపథ్యంలో ట్రంప్ విధించిన అదనపు టారిఫ్‌లు ఈ నెల 27 నుంచి అమలులోకి రానున్నాయి. దీంతో భారత వస్తువులపై అమెరికా సుంకాలు 50 శాతానికి చేరనున్నాయి.

## యుద్ధాన్ని ఆపాలా వద్దా అనేది నీ చేతుల్లోనే ఉంది..

అనేది నీ చేతుల్లోనే ఉందని ఉక్రెయిన్ అధ్యక్షుడికి.. అమెరికా ప్రెసిడెంట్ తేల్చి చెప్పారు. 'ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ తలచుకుంటే రష్యాతో యుద్ధాన్ని వెంటనే నిలిపివేయవచ్చు. ఒకవేళ ఆయన యుద్ధాన్ని కొనసాగించాలనుకుంటే అదే విధంగా చేయవచ్చు. అయితే.. యుద్ధం ఎలా మొదలైందో ఓసారి గుర్తు చేసుకోవాలి. అంతేకాదు 12 ఏళ్ల క్రితం అప్పటి అమెరికా అధ్యక్షుడు బరాక్ ఒబామా అప్పగించిన క్రిమియాను ఉక్రెయిన్ దక్కించుకోదు. అలానే నాటో సభ్యత్వంపై కూడా ఆ దేశం ఆశలు వదులుకోవాలి. ఎందుకంటే కొన్ని విషయాలు ఎప్పటికీ మారవు' అని ట్రంప్ ట్వీట్‌లో పేర్కొన్నారు.

# వాయుగుండంగా బలపడనున్న అల్పపీడనం

మొదటి పేజి తరువాయి

రాబోయే రెండు మూడు రోజుల్లో కోస్తా జిల్లాల్లో అక్కడక్కడ భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని అమరావతి వాతావరణ కేంద్రం పేర్కొంది. రాయలసీమలో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు పడే అవకాశం ఉంది. తీరం వెంబడి గంటకు 50 నుంచి 60 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని తెలిపింది. లోతట్టు ప్రాంత ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ సూచించింది. విశాఖపట్నం, అల్లూరి సీతారామరాజు, అనకాపల్లి, కాకినాడ, తూర్పుగోదావరి, కోనసీమ, పశ్చిమ గోదావరి, ఏలూరు, , గుంటూరు జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ చేసింది. కృష్ణపట్నం, వాడరేవు, నిజాంపట్నం, మచిలీపట్నం, కాకినాడ, గంగవరం, విశాఖపట్నం, కళింగపట్నం పోర్టులకు మూడో నంబరు ప్రమాద హెచ్చరికలు జారీ చేసినట్లు విశాఖ తుపాను హెచ్చరికల కేంద్రం అధికారులు తెలిపారు. సముద్రం అలజడిగా మారిన నేపథ్యంలో బుధవారం వరకు మత్స్యకారులు చేపలవేటకు వెళ్లరాదని విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్‌జైన్ విజ్ఞప్తి చేశారు.



అల్పపీడన ప్రభావంపై హోంమంత్రి సమీక్ష: పశ్చిమ మధ్య, వాయువ్య బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంపై హోం, విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి వంగలపూడి అనిత సమీక్ష నిర్వహించారు. అన్ని ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని కలెక్టర్లను ఆదేశించారు. పరిస్థితి తీవ్రత బట్టి ఎక్కడికక్కడ పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేయాలని సూచించారు. ఎస్డీఆర్ఎఫ్ సిబ్బంది పూర్తి స్థాయిలో అప్రమత్తంగా ఉండాలని ఆదేశాలు జారీ చేశారు. ఎన్డీఆర్?ఎఫ్?తో సమన్వయం చేసుకుంటూ తగినన్ని బృందాలను ముందస్తుగా అందుబాటులో ఉంచాలని దిశానిర్దేశం చేశారు. కొండ ప్రాంతాలు, లోతట్టు ప్రాంతాల ప్రజల్ని అప్రమత్తం చేస్తూ, ముందస్తు హెచ్చరికల ఆధారంగా పునరావాస కేంద్రాలకు తరలించాలని ఆదేశించారు. రెవెన్యూ, విద్యుత్, వ్యవసాయ, పోలీస్, వైద్య ఆరోగ్య శాఖలతో సమన్వయం చేసుకుంటూ ఎలాంటి పరిస్థితులనైనా ఎదుర్కొనేందుకు ప్రభుత్వ యంత్రాంగం పూర్తి సన్నద్ధతతో ఉండాలని స్పష్టం చేశారు. ప్రజలు అత్యవసరమైతే విపత్తుల నిర్వహణ సంస్థ టోల్‌ఫ్రీ నంబర్లు 112, 1070, 18004250101లను సంప్రదించాలని హోంమంత్రి సూచించారు. విద్యాసంస్థలకు నేడు సెలవు: శ్రీకాకుళం, విశాఖ, అల్లూరి జిల్లాలోని విద్యాసంస్థలకు నేడు సెలవు ప్రకటించారు. భారీ వర్షాల దృష్ట్యా సెలవులు ఈ మూడు జిల్లాల కలెక్టర్లు సెలవు ప్రకటిస్తూ నిర్ణయం తీసుకున్నారు.

# తెలుగు రాష్ట్రాలను వీడని వర్షాలు..

మొదటి పేజి తరువాయి



మత్స్యకారులు సముద్రంలో వేటకు వెళ్లరాదని సూచించారు. దీని ప్రభావంతో రేపు కోస్తాలో చెదురుమదురుగా భారీ వర్షాలు కురిసేందుకు అవకాశం ఉందని చెప్పుకొచ్చారు.

### ప్రజలు అప్రమత్తంగా ఉండాలి...

అల్లూరి సీతారామరాజు, ఏలూరు, ఎన్టీఆర్ జిల్లాల్లో అక్కడక్కడ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపారు. మిగతా జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని ప్రఖర్ జైన్ వివరించారు. భారీవర్షాలు, బలమైన గాలుల నేపథ్యంలో శిథిలావస్థలో ఉన్న భవనాలు, గోడలు వద్ద ఉండరాదని హెచ్చరించారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎగువ ప్రాంతాల్లో, మన రాష్ట్రంలో కురుస్తున్న వర్షాలకు గోదావరి, కృష్ణా, తుంగభద్ర నదుల వరద ప్రవాహం హెచ్చరిక స్థాయికి చేరనప్పటికీ వివిధ ప్రాజెక్టుల్లోని నీటిని దిగువకు విడుదల చేస్తున్నందున ఆయా నదీపరీవాహక ప్రాంత, లోతట్టు/లంక గ్రామ ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

### చేపల వేటకు వెళ్లవద్దు...

బోట్లు, మోటార్ బోట్లు, స్టీమర్లలతో నదిలో ప్రయాణించడం, వరద నీటిలో ఈతకు వెళ్లడం, చేపలు పట్టడం, స్నానాలకు వెళ్లడం లాంటివి చేయరాదని సూచించారు. గోదావరి నదికి వరద ప్రవాహం స్వల్పంగా పెరుగుతోందని సోమవారం సాయంత్రం 5 గంటలకు భద్రాచలం వద్ద నీటిమట్టం 37.7 అడుగులు అందని పేర్కొన్నారు. ధవళేశ్వరం వద్ద ఇన్ ఫ్లో, ఔట్ ఫ్లో 4.35 లక్షల క్యూసెక్కులు ఉందని వెల్లడించారు. ప్రకాశం బ్యారేజి వద్ద కృష్ణానది వరద సోమవారం సాయంత్రం 5 గంటల నాటికి ఇన్, ఔట్ ఫ్లో 2.53 లక్షల క్యూసెక్కులు ఉందని చెప్పుకొచ్చారు. సోమవారం సాయంత్రం 5 గంటల నాటికి అల్లూరి జిల్లా మారేడుమిల్లిలో 73మిల్లిమీటర్ల, మన్యం జిల్లా గుళ్లసీతారామపురంలో 66మిల్లిమీటర్ల, శ్రీకాకుళం జిల్లా ఆముదాలవలసలో 60.2మిల్లిమీటర్ల, అల్లూరి జిల్లా కొత్తూరులో 59.5మిల్లిమీటర్ల చొప్పున వర్షపాతం నమోదైందని పేర్కొన్నారు.

### హెచ్చరికలు జారీ..

విశాఖపట్నం , అల్లూరి సీతారామరాజు, అనకాపల్లి, ఈస్ట్ గోదావరి, కాకినాడ, కోనసీమ, ఏలూరు , ఎన్టీఆర్, వెస్ట్ గోదావరి జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ చేశారు. ఈ జిల్లాలో భారీ నుంచి అత్యంత భారీ వర్షాలు ఒకటి రెండు చోట్ల పడే అవకాశం ఉందని వెల్లడించారు. శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం, పల్నాడు, ఎన్టీఆర్, కృష్ణ, జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేశారు. తీరం వెంబడి బలమైన గాలులు ఉంటాయని, మత్స్యకారులు వేటకు వెళ్లకూడదని సూచించారు. అన్ని పోర్టుల్లో మూడో నెంబర్ హెచ్చరిక కొనసాగుతోందని విశాఖపట్నం వాతావరణ శాఖ అధికారులు పేర్కొన్నారు.

### ప్రాజెక్టులకు జలకళ..

మరోవైపు, తెలుగు రాష్ట్రాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. దీంతో పలు ప్రాజెక్టులు జలకళను సంతరించుకున్నాయి. ఏపీ, తెలంగాణలో అత్యంత భారీ వర్షాలు పడే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. తెలంగాణలో 3 జిల్లాలకు రెడ్ అలర్ట్, 12 జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేశారు.

### నిలిచిన రాకపోకలు...

కాగా, హైదరాబాద్‌లోని విద్యానగర్ టీఆర్టీ కాలనీలో భారీ చెట్టు నేలకూలింది. దీంతో సమీపంలోని కారు ధ్వంసమైంది. మేడ్చల్, శామీర్‌పేట్, మూడుచింతలపల్లిలో చెరువులు అలుగు పారుతున్నాయి. మేడ్చల్-గౌడవెల్లి రహదారిపై వరద ప్రవాహంతో రాకపోకలు నిలిచిపోయాయి. భారీ వర్షాలతో మూసీ ప్రాజెక్ట్‌కు భారీగా వరద నీరు ప్రవహిస్తోంది. భారీ వరదతో ఆరు గేట్లు ఎత్తివేశారు. నిజామాబాద్ జిల్లాలోని శ్రీరాంసాగర్‌కు భారీగా వరద ప్రవహిస్తోంది. భారీ వరద ప్రవాహంతో 24 గేట్లు ఎత్తివేశారు. ఏలూరు జిల్లాలోని కొల్లేరుకు భారీగా వరద చేరింది. అలాగే పెనుమాకలంక-కైకలూరు మధ్య రాకపోకలు బంద్ అయ్యాయి.

### ఛత్తీస్‌గఢ్, ఒడిశా, గోవా,
### మహారాష్ట్రలలో భారీ వర్షాలు...

దక్షిణ ఛత్తీస్‌గఢ్, దక్షిణ ఒడిశాలను కూడా భారీ వర్షాలు ముంచెత్తుతాయని భారత వాతావరణ శాఖ అధికారులు చెప్పుకొచ్చారు. ఈ నెల (ఆగస్టు) 18, 19 తేదీల్లో కొంకణ్ ప్రాంతం (ముంబైతో సహా) గోవా, మధ్య మహారాష్ట్ర ఘాట్ ప్రాంతాలు, తీర కర్ణాటకలో అత్యంత భారీ వర్షాలు పడే అవకాశం ఉందని వెల్లడించారు. ఈ నెల 19, 20 తేదీల్లో గుజరాత్ రాష్ట్రంలో అత్యంత భారీ వర్షాలు పడే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. ముంబైని వరదలు ముంచెత్తడంతో లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయి. భారీ వర్షాలతో హిమాచల్‌ప్రదేశ్ అతలాకుతలమైంది. హిమాచల్‌లో కొండచరియలు విరిగిపడి 15 పంచాయతీలకు రాకపోకలు నిలిచిపోయాయి

# బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు - గత ప్రభుత్వం చేసిన చట్టమే మనకు అడ్డంకి

మొదటి పేజి తరువాయి

కొంతమంది చూశారని ఆక్షేపించారు. పాపన్న గౌడ్? చరిత్ర, స్ఫూర్తి, కోటను చారిత్రక కట్టడాలుగా తీర్చిదిద్దాలని నిర్ణయించామన్న సీఎం రేవంత్? రెడ్డి, భవిష్యత్తు తరాలు గర్వించేలా ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయనున్నట్లు వెల్లడించారు. గాంధీ కుటుంబం దేశానికి గొప్ప వరమని, శాంతితో యుద్ధాన్ని గెలవవచ్చు అని ఆయన నిరూపించారని అన్నారు. విద్య, ఉద్యోగాల్లో బహుజనులు ఆర్థికంగా ఎదగాలనేది రాహుల్ గాంధీ విధానమని, ఆయన పాలసీని అమలు చేయడమే తన బాధ్యత అని అన్నారు. రాహుల్‌గాంధీ సూచనను నూరు శాతం అమలు చేస్తామని, ఆ క్రమంలో సమస్యలు వస్తే పోరాటంలో ప్రజలు అండగా నిలవాలని పిలుపునిచ్చారు.

### బహుజనుల సామ్రాజ్యాన్ని అందరికీ ఎలా అందించవచ్చో పాపన్నగౌడ్ నిరూపించారు : సీఎం రేవంత్‌రెడ్డి

అసెంబ్లీ సాక్షిగా సవాల్ విసిరాం : బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని గతంలో రాహుల్‌గాంధీ మాట ఇచ్చారని, గాంధీ కుటుంబం మాట ఇస్తే అది శిలాశాసనమే అని ముఖ్యమంత్రి రేవంత్? రెడ్డి అన్నారు. దేశంలో ఏ రాష్ట్రం చేయని విధంగా కులగణన సర్వే చేశామన్న సీఎం, కులగణన సర్వేలో తప్పులుంటే చూపాలని రాజకీయ




పార్టీలకు సవాల్ విసిరినట్లు తెలిపారు. దేశంలోని అన్ని రాజకీయ పార్టీలకు అసెంబ్లీ సాక్షిగా సవాల్ విసిరామని, తప్పులు చూపితే క్షమాపణ చెబుతామని చెప్పినట్లు వెల్లడించారు. "దేశంలో ఏ రాష్ట్రం చేయని విధంగా కులగణన సర్వే చేశాం. కులగణన సర్వేలో తప్పులుంటే చూపాలని రాజకీయ పార్టీలకు సవాల్ విసిరాం. దేశంలోని అన్ని రాజకీయ పార్టీలకు శాసనసభ వేదికగా సవాల్ విసిరాం. తప్పులు చూపితే క్షమాపణ చెబుతామని చెప్పాం" -సీఎం రేవంత్ రెడ్డి రాజకీయ ప్రయోజనాల కోసం కులగణనను తప్పుపట్టవద్దన్న రేవంత్,? కులగణను తప్పుపడితే వందేళ్ల వరకు బహుజనులకు న్యాయం జరగదన్నారు. ప్రతి 150 ఇళ్లకు ఎన్యుమరేటర్లను పెట్టి బ్లాక్‌గా విభజించామని, 95 వేల బ్లాకుల్లో ఇంటింటి సర్వేను 60 రోజుల్లో చేసినట్లు తెలిపారు. క్షుణ్ణంగా, లోతుగా దేశంలో ఏ ప్రభుత్వం కులగణన సమాచారం సేకరించలేదని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో 56.33 శాతం బలహీనవర్గాలు ఉన్నాయని, బీసీ రిజర్వేషన్ల బిల్లును కేంద్రం ఐదు నెలలుగా పెండింగ్ పెట్టిందని విమర్శించారు. మనకు అడ్డంకిగా మారింది : బీసీలతో పాటు ఎస్సీ, ఎస్టీ కలిపితే రిజర్వేషన్లు 70 శాతం వరకు చేరుతాయని, తెలంగాణలో 50 శాతానికి మించి రిజర్వేషన్లు ఇవ్వకుండా గత బీఆర్?ఎస్? ప్రభుత్వం చట్టం చేసిందని రేవంత్? రెడ్డి ఆక్షేపించారు. గత ప్రభుత్వం చేసిన చట్టం మనకు అడ్డంకిగా మారిందని, బీసీ రిజర్వేషన్ల కోసం జంతర్ మంతర్ వేదికగా నిరసనలు తెలిపినట్లు గుర్తు చేశారు. బీసీ రిజర్వేషన్లకు బీజేపీ, బీఆర్ఎస్ మద్దతు ఇవ్వలేదని, సమస్యలు పరిష్కరించే శక్తి ఉన్నా మోదీ, కిషన్‌రెడ్డిలు అడ్డుపడుతున్నారని విమర్శించారు. బీసీ రిజర్వేషన్లలో ముస్లింలను కలిపారని తొండి వాదన చేస్తున్నారన్న ఆయన, మత ప్రాదిపదికన రిజర్వేషన్లకు తావులేదని రాజ్యాంగంలోనే ప్రొవిజన్ ఉందని అన్నారు. బలహీన వర్గాలకు అన్యాయం : బీసీ రిజర్వేషన్లలో మత ప్రాతిపదికన రిజర్వేషన్లు ఉంటే చూపాలని, అబద్ధాలతో బడుగు, బలహీన వర్గాలకు అన్యాయం చేస్తున్నారని సీఎం రేవంత్? రెడ్డి మండిపడ్డారు. గుజరాత్‌లో ముస్లింలకు బీసీ రిజర్వేషన్లను మోదీ తొలగించగలరా? ముస్లిం, వెనుకబడిన వర్గాలకు రాష్ట్రంలోనూ బీసీ రిజర్వేషన్లే ఉన్నాయని, ముస్లిం ముసుగుతో బహుజనులకు అన్యాయం చేయాలని చూస్తున్నారని ఆరోపించారు. రాహుల్‌గాంధీపై కోపం ఉంటే వారి మీద ప్రదర్శించాలని, ఆయనపై ఇప్పటికే చాలా కేసులు పెట్టారని అవసరమైతే మరో 4 పెట్టండని అన్నారు. రాహుల్ నమ్మిన సిద్ధాంతాన్ని దెబ్బతీయవద్దని కేంద్రాన్ని కోరుతున్నట్లు ప్రసంగాన్ని ముగించారు.

# బహుజనుల అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం

మొదటి పేజి తరువాయి

కలిపేందుకు కుట్ర చేసిందని ఆయన ఆరోపించారు. ఇవాళ(సోమవారం) సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ మహారాజ్? జయంతి సందర్భంగా హైదరాబాద్ ట్యాంక్ బండ్‌పై ఆయన విగ్రహం ఏర్పాటుకు రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా పాపన్న గౌడ్‌పై ప్రశంసల వర్షం కురిపించారు. గత ప్రభుత్వం ఖిలాషాపూర్ కోటపై కుట్రలు చేసిందని.. ఆనాడే కోటపైకి వెళ్లి దాన్ని కాపాడి చారిత్రక పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చామని గుర్తు చేశారు రేవంత్ రెడ్డి. ప్రపంచంలోనే మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్‌ను తీర్చిదిద్దే నాయకత్వాన్ని గాంధీ కుటుంబం అందించిందని చెప్పుకొచ్చారు రేవంత్ రెడ్డి. ఆ వారసత్వాన్ని కొనసాగిస్తూ దేశ సమగ్రత కోసం కాంగ్రెస్ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీ.. భారత్ జోడో యాత్ర నిర్వహించారని పేర్కొన్నారు. ఆ సందర్భంగా కులగణన చేసి తీరుతామని తెలంగాణ ప్రజలకు మాట ఇచ్చారని, గాంధీ కుటుంబం మాట ఇచ్చిందంటే అది శిలాశాసనమే అని చెప్పుకొచ్చారు. రాహుల్ గాంధీ ఇచ్చిన మాట ప్రకారం దేశంలో ఏ రాష్ట్రం చేయని పనిని తెలంగాణలో తాము చేసి చూపించామంటూ గర్వంగా చెప్పారు సీఎం. పక్కా ప్రణాళిక ప్రకారం శాస్త్రీయంగా కులగణన చేసి చూపించామని ధీమా వ్యక్తం చేశారు. కులగణన ద్వారా బహుజనుల సంఖ్య 56.33 శాతంగా ఉందని తేల్చామని తెలిపారు. విద్య, ఉద్యోగ, ఉపాధితోపాటు రాజకీయాల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ రెండు వేర్వేరు చట్టాలు చేసి కేంద్రానికి పంపామని గుర్తు చేశారు. గత ప్రభుత్వంలో కేసీఆర్ చేసిన చట్టం బీసీలకు శాపంగా మారిందని, అందుకే దాన్ని సవరిస్తూ చేసిన ఆర్డినెన్స్ గవర్నర్‌కు పంపితే ఆయన రాష్ట్రపతికి పంపారని వెల్లడించారు. 5 నెలలు గడిచినా బిల్లులను ఆమోదించకపోవడంతో బహుజనుల కోసం



ఢిల్లీలో ధర్నా సైతం చేశామని పేర్కొన్నారు. బహుజనుల కోసం తాము చేసిన ధర్నాకు బీజేపీ, బీఆర్ఎస్ పార్టీల నేతలు ఎందుకు రాలేదంటూ సీఎం రేవంత్ ప్రశ్నించారు. బీసీ రిజర్వేషన్లు అడ్డుకుంటుంది కిషన్ రెడ్డి, నరేంద్ర మోదీ కాదా? అంటూ నిలదీశారు. మత ప్రాతిపదికన రిజర్వేషన్లు చట్టంలోనే లేదు.. ఎందుకు అబద్ధాలతో బహుజనులకు అన్యాయం చేయాలని చూస్తున్నారని ధ్వజమెత్తారు. మహారాష్ట్ర, గుజరాత్, ఉత్తరప్రదేశ్‌లో బీసీల్లో ముస్లింలకు రిజర్వేషన్లు తొలగించగలరా? అంటూ సూటి ప్రశ్నలు వేశారు ముఖ్యమంత్రి. 56 ఏళ్లుగా ఇవి అమలు జరుగుతున్నాయని, మతం ముసుగులో బహుజనుల రిజర్వేషన్లను అడ్డుకుంటున్నారని మండిపడ్డారు. రాహుల్ గాంధీపై కోపం ఉంటే ఆయనపైనే చూపాలని.. అంతేగాని ఆయన సిద్ధాంతాలపై చూపొద్దంటూ హితబోధ చేశారు. రాహుల్ గాంధీ సూచనలను అమలు చేయడం తమ బాధ్యతని, సమస్య వచ్చినప్పుడు పోరాడేందుకు బహుజనుల నైతిక మద్దతు ఉండాలని కోరారు. విద్య ఒక్కటే బహుజనుల తలరాతలు మారుస్తుందని, నాణ్యమైన చదువు, ఉద్యోగాలు ఇచ్చే బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుంటుందని ఉద్ఘాటించారు. బహుజనులంతా ఉన్నత చదువులు చదివి రాజ్యాధికారం సాధించాలని, బడుగు బలహీన వర్గాలకు రాజ్యాధికారం వచ్చినప్పుడే సమాజం బాగుపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. విగ్రహాలు అనేవి వర్ధంతులు, జయంతుల కోసం కాదని, వారి స్ఫూర్తిని రగిలించిందుకే అని చెప్పుకొచ్చారు. అందుకే రాష్ట్రానికి గుండెకాయ లాంటి సచివాలయం సమీపంలో పాపన్న గౌడ్ విగ్రహం ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు రేవంత్.

ప్రజాస్వామ్యం
తెలుగు దినపత్రిక
PRAJASWAMYAM TELUGU DAILY (ANDHRA & TELANGANA)

మంగళవారం, ఆగస్టు 19, 2025

# "బాబు షూరిటీ మోసం గ్యారంటీ" క్షేత్రస్థాయిలో జరగాలి

**ప్రతి గడపకు వెళ్ళి ప్రజలను చైతన్య పరచాలి**

**31వ తేదీలోగా వార్డు, బూతు స్థాయి కమిటీలు పూర్తి కావాలి**

**దక్షిణ సమన్వయ కమిటీ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి**

ప్రజాస్వామ్యం న్యూస్ విశాఖపట్నం : ఆగష్టు 18మాజీ ఎమ్మెల్యే, వైఎస్ఆర్సిపి సమన్వయకర్త వాసుపల్లి గణేష్ కుమార్ దక్షిణ వైసీపీ రథసారదులతో సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఆసీలమెట్ట కార్యాలయంలో సోమవారం ఉదయం కార్పొరేటర్లు, వార్డు అధ్యక్షులు, అనుబంధ సంఘాల నేతలతో సమావేశం నిర్వహించారు. "బాబు షూరిటీ మోసం గ్యారెంటీ కార్యక్రమం" పై పలు సూచనలు ప్రణాళికలు చేశారు. క్షేత్రస్థాయిలో ఈ కార్యక్రమాన్ని తీసుకువెళ్లాలని, ప్రతి గడపను టచ్ చేసి ప్రజలను చైతన్య పరచాలన్నారు. కూటమి ప్రభుత్వం చేస్తున్న ఫెయిల్యూర్ పాలన, బాబు చేస్తున్న మోసాలను ఎండగట్టాలన్నారు. రాష్ట్ర అభివృద్ధి జరగాలన్న పేద ప్రజలు సంతోషంగా ఉండాలంటే మళ్లీ జగనన్న ప్రభుత్వం రావాలన్నారు. దానికోసం వైఎస్ఆర్సిపి కుటుంబ సభ్యులందరూ కష్టపడాలని సూచించారు. పార్టీ కోసం అహర్నిశలు కష్టపడే వారికి అధిష్టానం మంచి గుర్తింపునిస్తుందని తెలిపారు. వార్డు స్థాయి, బూతు స్థాయిలలో



కమిటీని వేసి ఈ నెల 31వ తేదీ లోపు దక్షిణ కార్యాలయంలో సమర్పించాలనీ సూచించారు. వాటిని అధిష్టానంకి పంపిస్తామని తెలిపారు. ఇచ్చిన హామీలు అమలు చేయలేక ప్రజలను మభ్యపెడుతూ రాష్ట్రాన్ని అంధకారంలో నెట్టుతున్న చంద్రబాబు నారా లోకేష్ పవన్ కళ్యాణ్ విధివిధానాలను తిప్పి కొట్టాలన్నారు. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు దక్షిణ నియోజకవర్గ ప్రజలకు అండగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో దక్షిణ నియోజకవర్గ కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, వార్డు అధ్యక్షులు, అనుబంధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మలబార్ షోరూంలో లో వ్యాన సరికొత్త గోల్డ్ అండ్ డైమండ్స్ పోస్టర్ లాంచ్

శేరిలింగంపల్లి ప్రజాస్వామ్యం ఆగస్టు 18: కొండాపూర్ డివిజన్ లో గోల్డెన్ డైమండ్ షోరూమ్ లోవ్యాన డైమండ్స్ మీకు అందుబాటులో ఉన్నవి అలాగే ప్రతి మహిళా తన ప్రత్యేకతను చాటుకుంటూ వేడుక చేసుకునే అద్భుత రత్నాభరణాల సేకరణ వ్యాన ను ఆవిష్కరించిన మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్. రెండు రత్నాలు ఇద్దరు మహిళలు ఒకేలా ఉండరని నమ్మకం నుండి ప్రేరణ పొందిన వ్యాన. వజ్రంతో ప్రేరేపితమైన తేజస్సును వర్ణ రంజితమైన శక్తివంతమైన రత్నాలను 18 మరియు 22 క్యారెట్ల బంగారంతో ఎంతో శ్రద్ధగా వ్యానాను సుంద రంగా రూపొందించారు. జేమ్స్టోన్ జువెలరీ ఫెస్టివల్ లో సొగసైన ధ్యాన కలెక్షన్ తో పాటు అద్భుతమైన రత్నాలు అన్కట్ వజ్రాలతో కూడిన సాంప్రదాయ ఆభరణాల సేకరణను మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ ప్రదర్శిస్తుంది. ఈ ఫెస్టివల్ లో భాగంగా వినియోగదారులు అన్ని రకాల రత్నాలు. అన్కట్ వజ్రాల ఆభరణాల తరుగు చార్జీలపై 25% వరకు తగ్గింపును పొందవచ్చు. ఈ ప్రత్యేక ఆఫర్ సెప్టెంబర్ 7 2025 వరకు మాత్రమే అందుబాటులో ఉంటుంది. వ్యాన ఆవిష్కరణ సందర్భంగా మలబార్ గ్రూప్ చైర్మన్ శ్రీ ఎంపీ అహ్మద్ మాట్లాడుతూ వ్యాయామం అనేది కేవలం ఆభరణాల సేకరణ మాత్రమే కాదు ఇది మహిళా స్ఫూర్తి యొక్క అనేక ఛాయలకు ప్రశంస వ్యానా లోని లోని ప్రతి రత్నం మహిళలని బలం దయ వ్యక్తిత్వం యొక్క కథను చెబుతుంది ధ్యాన




ఆభరణాలు ధరించే మహిళల మాదిరిగానే ప్రతి ఆభరణం నిజంగా ప్రత్యేకమైన తేజస్సును ప్రశంబింపజేస్తుంది అని అన్నారు. జస్ట్ లైక్ మీ అనే ఆకర్షణీయమైన ప్రచారం ద్వారా ఈ వ్యాన ఆవిష్కరణ విస్తరింపబడింది. దీనిలో మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ బ్రాండ్ అంబాసిడర్ శ్రీనిధి శెట్టి ఉన్నారు. ఆమె వ్యానస్ఫూర్తిగా జీవం పోస్తుంది.ప్రపంచ సౌందర్యాన్ని భారతీయ ఆత్మతో మిళితం చేసే వ్యాన ఆభరణాలను తయారు చేయడం ద్వారా మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ తన నిబద్ధతను పునరుద్ఘాటిస్తుంది. ప్రపంచవ్యాప్తంగా భారతదేశంలో మిడిల్ ఈస్ట్ ఫారెస్ట్ యూఎస్ఏ యూకే కెనడా ఆస్ట్రేలియా ఒంటి 13 దేశాల్లో 400కు పైగా షో రూమ్లు కలిగి ఉన్న మలబార్ గోల్డ్ అండ్ డైమండ్.

# అన్నదాతలకు అండగా కూటమి ప్రభుత్వం.

**-మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్.**

**గుంటుపల్లి సొసైటీ త్రిసభ్య కమిటీ బాధ్యతల స్వీకరణ.**

(ప్రజాస్వామ్యం):ఎన్టీఆర్ జిల్లా, ఇబ్రహీంపట్నం, 18.08.2025. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అన్నదాతలకు అండగా నిలుస్తోందని, రైతుల శ్రేయస్సే ప్రధాన ధ్యేయంగా పీఏసీఎస్ త్రిసభ్యకమిటీలు కూడా కృషి చేయాలని మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ పేర్కొన్నారు .ఇబ్రహీంపట్నం మండలం గుంటుపల్లి పీఏసీఎస్ చైర్మన్ గా చెరుకూరి రామకృష్ణ, కమిటీ సభ్యులుగా రత్నవరపు రామకృష్ణ, నర్రా సాంబశివరావు సోమవారం సొసైటీలో బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ త్రిసభ్య కమిటీని అభినందించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సొసైటీని ఆర్థికంగా మరింత బలోపేతం చేయాలని సూచించారు. సకాలంలో రుణాలు మంజూరు చేయాలన్నారు. సొసైటీల ద్వారా రుణాలు పొందే రైతుల్లో 95 శాతం మంది చిన్న, సన్నకారు రైతులేనన్నారు. గ్రామీణ బ్యాంకింగ్, బ్యాంకింగేతర సేవలు, వ్యవసాయ ఇన్పుట్లు వంటి ఎన్నో అవసరాలకు సొసైటీలు సహాయంగా వ్యవహరిస్తున్నాయ న్నారు. పి.ఏ.సి.ఎస్ లు గ్రామీణ ఆర్థికవ్యవస్థలో ముఖ్య మైన భాగంగా మారుతున్నాయన్నారు. రైతులకు రుణాలు,



ఎరువులు, విత్తనాలు, తదితరాలన్ని సరఫరా చేస్తున్నాయన్నారుకం ప్యూటరీ కరణ, డిజిటలైజేషన్ వంటి ఆధునికీకరణతో బ్యాంకింగేతర సేవలు, ప్రభుత్వ పథకాల అమలుకు సొసైటీలు అవుట్లెట్లుగా వ్యవహరిస్తున్నాయన్నారు. త్రిసభ్య కమిటి సభ్యులు సొసైటీల ద్వారా అత్యంత. పారదర్శక సేవలు అందించి రైతుల జీవన ప్రమాణాలు పెంపొందించడానికి ప్రాధాన్యత ఇవ్వాలనన్నారు. ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకునే విధంగా వారిని ప్రోత్సహించాలన్నారు. ఎన్డీఏ కూటమి నేతలు తదితరులు పాల్గొన్నారు.

# ఇస్రో లో సీతం విద్యార్థులకు ప్రాజెక్ట్ వర్క్

విజయనగరం (ప్రజాస్వామ్యం న్యూస్) సీతం ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులకు సతీష్ ధావన్ స్పేస్ సెంటర్ (SHAR) శ్రీహరికోట లో అపూర్వ అవకాసం దక్కింది.. బీటెక్ ఫైనల్ ఇయర్ చదువుతున్న కర్రీ సునైనా నాయుడు మరియు మండల త్రివేణి విద్యార్థులకు రెండు నెలలపాటు ప్రాజెక్ట్ వర్క్ చేసే అవకాశం దక్కింది. వీరిద్దరూ 17 జూన్ 25 నుండి 13 ఆగస్టు 25 వరకు ఇంటర్న్షిప్ పూర్తిచేసుకుని సతీష్ ధావన్ స్పేస్ సెంటర్ నుంచి సర్టిఫికెట్స్ అందుకొని సీతం కళాశాలకు ఎనలేని గుర్తింపును తీసుకొచ్చారు. వీరిద్దరూ కృత్రిమ మేధస్సు మరియు యంత్ర అభ్యాసాన్ని ఉపయోగించి రాడార్ అమరిక ( రాడార్ డేటా కాలిబ్రేషన్ ) ప్రాజెక్ట్ మీద శిక్షణా కాలాన్ని పూర్తిచేసుకున్నారు. విరిద్దరూ సీతం కళాశాలకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేసేరు. సీతం కళాశాల డైరెక్టర్ డాక్టర్ మజ్జి శశిభూషణ రావు గారు విద్యార్థులు అసాధారణమైన కృషి సాంకేతిక నైపుణ్యం మరియు ప్రొఫెషనలిజం ప్రదర్శించారని విద్యార్థులను ఎంతగానో మెచ్చుకున్నారు. విద్యార్థులకు మరిన్ని అవకాశాలు చేకూరుస్తామని ఆయన విద్యార్థులకి సూచించారు.




సీతం కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ డివి రామ్మూర్తి గారు మాట్లాడుతూ విద్యార్థులకి మరిన్ని ఎంట్రెన్స్ అవకాశాలు చేకూరుస్తామని ఆయన తెలియజేసారు.

# దళిత మహిళా ప్రిన్సిపల్ ను వేధిస్తున్న ఎమ్మెల్యే కూన రవికుమార్ పై చర్యలు తీసుకోవాలి

**మాల మహానాడు డిమాండ్**


ప్రజాస్వామ్యం న్యూస్ భీమునిపట్నం శ్రీకాకుళం జిల్లా పొందూరు మండలం కేజీబీవీ విద్యాలయంలో ప్రిన్సిపల్ గా పనిచేస్తున్న దళిత మహిళ సౌమ్య ను తప్పుడు ఆరోపణలతో పొందూరు మండలం నుండి కంచిలి మండలానికి ట్రాన్స్ఫర్ చేయడాన్ని నిరసిస్తూ భీమిలి నియోజకవర్గ మాల మహానాడు అధ్యక్షుడు బోని సన్నిబాబు ఆధ్వర్యంలో తాళ్లవలస డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు పిమ్మట ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మాల మహానాడు వ్యవస్థాపక కార్యదర్శి భాగం గోపాలరావు మాట్లాడుతూ ఆముదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్ తమ సామాజిక వర్గానికి చెందిన మహిళను పొందూరు కేజీబీవీ విద్యాలయంలో ప్రిన్సిపాల్ గా నియమించేందుకు దళిత ప్రిన్సిపాల్ సౌమ్యను బలి చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు రాష్ట్రంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగం ద్వారా రిజర్వేషన్లు పొంది 30 మంది పైగా శాసనసభ్యులు నలుగురు ఎంపీలు ఉన్నప్పటికీ దళితులపై వరుస దాడులు జరుగుతున్న స్పందించకపోవడం శోచనీయం అని అన్నారు దళిత మహిళ హోం మంత్రిగా ఉన్నప్పటికీ దళితులపై తీవ్రంగా దాడులు జరుగుతున్న ఎటువంటి చర్యలు లేవని అన్నారు స్వాతంత్రం వచ్చి 79 సంవత్సరాలు అయినప్పటికీ నేటికీ దళితులను సామాజికంగా అనగద్రొక్కడాన్ని



తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు అలాగే దళిత మహిళా ప్రిన్సిపాల్ సౌమ్య ను వేధింపులకు గురిచేస్తూ తప్పుడు ఆరోపణలతో ట్రాన్స్ఫర్ చేయించిన ఆముదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్ పై పార్టీ క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలన్నారు మరియు ప్రిన్సిపల్ సౌమ్య ను యధావిధిగా పొందూరు కేజీబీవీ లోనే కొనసాగించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నామన్నారు ఈ కార్యక్రమంలో దళిత నాయకులు సియ్యాద్రి రాంబాబు యగాటి రామారావు బోనీ ప్రసాద్ బోని నర్సింగరావు బోని లోకేష్ ఎజ్జల దాసు రామారావు టీ సిద్ధార్థ తదితరులు పాల్గొన్నారు

# సాలూరు మండల వైస్ ఎంపీపీ రెడ్డి సురేష్ గారి కుమారుడు వెంకట సాయి వివాహ వేడుకలో పాల్గొన్న మాజీ డిప్యూటీ సీఎం రాజన్నదొరగారు

ప్రజాస్వామ్యం న్యూస్ /సాలూరు/ మన్యం జిల్లా.. సాలూరు మండల వైస్ ఎంపీపీ రెడ్డి సురేష్ గారి కుమారుడు వెంకట సాయి వివాహ వేడుకల్లో పాల్గొన్న మాజీ డిప్యూటీ సీఎం రాజన్న దొర గారు,గజపతినగరం మాజీ ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య గారు, మాజీ ఎమ్మెల్యే శోభాహైమావతి గారు, జీసీసి మాజీ చైర్ పర్సన్ స్వాతిరాణి గారు మరియు నాయకులు కార్యకర్తలు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించడం జరిగిందని తెలిపారు.



# అకాల వర్షాలు కురుస్తున్న దృష్ట్యా అరుకు పార్లమెంట్ పరిధి ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి : ఎంపీ డాక్టర్ గుమ్మ తనుజారాణి

ప్రజాస్వామ్యం న్యూస్/ మన్యం జిల్లా.. ఆగస్టు 18 :పార్లమెంట్ వర్షాకాలం సమావేశాలు 2025 నిమిత్తం భారత రాజధాని ఢిల్లీలో ఉన్న అరుకు పార్లమెంట్ సభ్యురాలు.(ఎంపీ) డాఎంగుమ్మ తనూజరాణి గారు..ఒక ప్రకటన విడుదల చేశారు.అల్లూరి జిల్లా మరియు పార్వతిపురం మన్యం జిల్లాలో ఈదురు గాలులు, మోస్తరు నుంచి భారీ వర్షం కురిసే అవకాశాలున్నాయని వాతావరణ శాఖ సూచించిందన్నారు. ఈ మేరకు వర్షాల సహాయక చర్యల నిమిత్తం అల్లూరి జిల్లా కలెక్టరేట్ కమాండ్ కంట్రోల్ రూమ్ నెంబరు: 08935293448 పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టరేట్ కమాండ్ కంట్రోల్ రూమ్ నెంబరు: 08963 293046 ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కంట్రోల్ రూమ్ 24-7 ప్రకారం పనిచేస్తుందన్నారు. ఏదేని అనుకోని అవాంఛనీయ సంఘటనలు ఎదురైతే పైన తెలిపిన కంట్రోల్ రూమ్ నంబరుకు ఫోన్ చేయవచ్చునని ఎంపీ గారు పేర్కొన్నారు. అలాగే ఆర్డీవో కార్యాలయాలు, తాసిల్దార్ కార్యాలయంలో కూడా కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసుకోవాలని ఇరు జిల్లాల కలెక్టర్ లకు సూచించినట్లు తెలిపారు. నదులు, వంకలు పరివాహ ప్రాంతాలు, అన్ని లోతట్టు ప్రాంతాల్లోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. చెరువులు, కాలువలకు గండ్లు పడే అవకాశం ఉండొచ్చు. ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు చెప్పారు. రైతులు వారికి సంబంధించిన పంటలు, పండించే ధాన్యము, పశు సంపదను సురక్షితంగా కాపాడుకునే చర్యలు చేపట్టాలి. ప్రజలందరూ



అత్యవసరమైతే తప్ప బయటికి రావద్దు. ఇళ్లల్లోనే సురక్షితంగా ఉండాలని సూచించారు. ప్రమాదకరంగా నీరు ప్రవహించే కల్వర్టుల వద్ద వాహనాల రాకపోకలను నియంత్రించాలన్నారు. వైద్య సేవలకు అంతరాయం కలగకుండా అన్నీ ప్రభుత్వ ఆసుపత్రుల్లో అవసరమైన మందు లను సిద్దంగా ఉంచుకోవాలని వైద్యశాఖాధికారులను ఆదేశించి నట్లు తెలిపారు.

# సుభాష్ చంద్రబోస్ వర్ధంతి సభ పాచిపెంట మండలం పాత బస్టాండ్ ఆవరణలో జరిగింది

ప్రజాస్వామ్యం న్యూస్ /పాచిపెంట/ మన్యం జిల్లా.. ఆగస్టు 18: సుభాష్ చంద్రబోస్ వర్ధంతి సభను పాచిపెంట మండల హెడ్ క్వార్టర్ లో ఘనంగా నిర్వహించుకోవడం జరిగిందని అబ్దుల్ నజర్ భాష తెలిపారు.ముందుగా రాజ్యాంగ పరిరక్షణ వేదిక నాయకులు అబ్దుల్ నజీర్ భాష. నేతాజీ సుభాష్ చంద్రబోస్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు కోరాడ ఈశ్వరరావు మాట్లాడుతూ సుభాష్ చంద్రబోస్ ఆశయ సాధన కోసం యువతి యువకులతో పాటు ప్రజలంతా కదలి రావాలని పిలుపునిచ్చారు. దేశ స్వాతంత్ర పోరాటంలో ఎంతో కీలక పాత్ర పోషించిన సుభాష్ చంద్రబోస్ దేశం గర్వించదగిన గొప్ప నాయకుడని కొనియాడారు. రవి అస్తమించని బ్రిటి సామ్రాజ్యవాదాన్ని గుండెల్లో సింహం స్వప్నమై ఈ దేశం కోసం ప్రాణాలర్పించిన గొప్ప వీరుడని కొనియాడారు. నేడు యువతీ యువకులకు గొప్ప ఆదర్శమైనటువంటి సుభాష్ చంద్రబోస్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లడంలో ప్రతి ఒక్కరూ కీలకపాత్ర వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో




స్థానికులు ఉప్పల వెంకట్రావు. డివైఎఫ్ఐ నాయకులు పి మహేష్, ఆర్ సతీష్.ప్రజాసంఘాల నాయకులు జలుమూరి గిరి పి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. పాచిపెంట మండల కేంద్రం పాత బస్టాండ్ ఆవరణలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన నాయకులు.

# విజయవంతమైన ఉచిత నేత్ర వైద్య శిబిరం

**నేత్ర వైద్యాధికారి - బి.త్రినాథ్**

ప్రజాస్వామ్యం న్యూస్ - గజపతినగరం:నియోజకవర్గ కేంద్రమైన గజపతినగరం ఎన్ . హెచ్ - 26 జాతీయ రహదారిలో గల విశ్వనాథ కమర్షియల్ కాంప్లెక్స్ (రెడ్డి జోగి నాయుడు కాంప్లెక్స్) లో శ్రీ విజయ ఐ కేర్, శ్రీ వెంకటేశ్వర పుష్పగిరి కంటి ఆసుపత్రి ఆధ్వర్యం లో ఉచిత మెగా నేత్ర వైద్యశిబిరం జరిగింది. ఈ వైద్య శిబిరంలో నేత్ర వైద్య అధికారి బి.త్రినాథ్ 88 మందికి కంటి పరీక్షలు నిర్వహిం చారు. ఈ సందర్భముగా ఆయన మాట్లాడుతూ కంటి పరీక్షలు నిర్వహించిన వారిలో 17 మందిని నేత్ర చికిత్సల కొరకు ఎంపిక చేసి పుష్ప గిరి కంటి ఆసుపత్రికి పంపించడం జరిగిందని అన్నారు. జిల్లా అందత్వ నివారణ సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో కో - ఆర్డినేటర్ భీమశంకర్ ,




శ్రీనివాస రాజు తదితరులు పాల్గొన్నారు.


# కూటమి విజయానికి పాటుపడిన వారికి సముచితస్థానం:గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

**వడ్లమన్నాడు పి.ఎ.సిఎస్. కమిటీ... ప్రమాణ స్వీకారోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే రాము**

**కమిటీ సభ్యులను అభినందించిన ఎమ్మెల్యే**

**పదవులు పొందిన వారు బాధ్యతగా వ్యవహరించాలి...**

(ప్రజాస్వామ్యం): గుడివాడ గుడ్లవల్లేరు కృష్ణాజిల్లా 18/8/25 నియోజకవర్గంలో వర్గాలకు తావిచ్చే ప్రసక్తి లేదు ప్రజలకు మంచి చేయడమే కూటమి నాయకులందరి లక్ష్యం.గుడ్లవల్లేరు ఆగస్టు 18:కూటమి విజయానికి పాటుపడిన ప్రతి ఒక్కరికి సముచిత స్థానం ఇవ్వడం జరుగుతుందని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. ప్రజలకు మంచి చేయడమే కూటమి నాయకత్వ లక్ష్యమన్నారు. గుడ్లవల్లేరు మండలం వడ్లమన్నాడు పిఎసిఎస్ కమిటీ ప్రమాణ స్వీకారోత్సవం సోమవారం ఉదయం ఘనంగా జరిగింది.కమిటీ చైర్మన్ గా అడపా చంద్రశేఖర్ , డైరెక్టర్లుగా మండ మురళి నాంచారయ్య, అబ్దుల్ జమీల్ బాధ్యతలు చేపట్టారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే రాము... నూతన కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు చెప్పి అభినందించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ.... కూటమి ప్రభుత్వం రైతాంగానికి ప్రాముఖ్యత ఇస్తుందని అన్నారు. నియోజకవర్గంలో రైతాంగ సంక్షేమానికి శక్తివంతం లేకుండా కృషి చేస్తున్నట్లు ఆయన చెప్పారు. నియోజకవర్గంలో వర్గాలకు తావిచ్చే ప్రసక్తి లేదన్నారు. కూటమి నాయకత్వం అంత ఏకతాటిపై ఉంటూ ప్రజల మంచి కోసం కలిసిమెలిసి ముందుకు సాగుతుందన్నారు. కూటమి విజయంలో కష్టపడిన ప్రతి ఒక్కరికి గుర్తుపు ఉంటుందని... కొందరి విషయంలో ఆలస్యమైన నిరాశ చెందవద్దన్నారు.పదవులను అలంకారప్రాయంగా చూడవద్దని.... బాధ్యతాయుతంగా ఉంటూ.. అందరిని కలుపుకు పోతూ ప్రజల మంచి కోసం పనిచేయాలన్నారు. అందరం కలిసి ముందుకు సాగుతూ గుడివాడ అభివృద్ధిని సాధించు కుందామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెనిగండ్ల రాము కూటమి నాయకత్వానికి పిలుపునిచ్చారు.తొలుత కార్యక్రమంలో పాల్గొన్నందుకు వచ్చిన ఎమ్మెల్యే రాముకు మండల కుటమి నాయకులు పూల వర్షం కురిపిస్తూ ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో భాగంగా నూతన



కమిటీ సభ్యులను రైతులు, మరియు కూటమి నాయకులు శాలువాలు పూల మాలలతో ఘనంగా సత్కరించారు. ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ఏపీ స్టేట్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ రావి వెంకటేశ్వరరావు, D.C.M.S చైర్మన్ బండి రామకృష్ణ (%=ఖ%), గుడివాడ జనసేన ఇన్చార్జి బూరగడ్డ శ్రీకాంత్, మండల టిడిపి అధ్యక్షుడు బాపయ్య చౌదరి, మార్కెట్ యార్డ్ చైర్మన్ పొట్లూరి రవి,%దీబీ%  నాయకులు అట్లూరి దిలీప్, మండల టిడిపి నాయకులు చేకూరు జగన్మోహన్రావు, సాయన పుష్పావతి, జంగం మోహన్ రావు, అరసమిల్లి రామ్మోహన్రావు, పామర్తి సత్తిబాబు, వేనిగళ్ళ నాగేశ్వరరావు, కొడాలి రామరాజు, వల్లభనేని రంగబాబు, ఈడే మోహన్, పోలవరపు వెంకటరావు, బెజవాడ వెంకయ్య, చిట్టి బొమ్మ నరసింహారావు, పర్సా పోతురాజు, నారగని శ్రీను, బొల్లా అంకాలు, వీర నాగేంద్రరావు, అట్లూరి స్వరూప్, గోవాడ శివ, తూము పద్మజా, పరంధామయ్య, ప్రసాద్....జనసేన నాయకులు మజ్జి శ్రీనివాసరావు, సాయన రాజేష్, వేమూరి త్రినాథ్, తోట చిన్నారి, సుంకర వెంకట్, వైయస్సార్, బెల్లివాడ పవన్, షేక్ మీరా షరీఫ్, నల్లి భవాని, కనకదుర్గ, నాగరాణి, వెంకటరాజు, గద్దం గణేష్, సురేష్, కటకం కొండ, కేశవ, రాజబాబు, వెంకటరత్నం, లక్ష్మయ్య, వెంకీ.. .వడ్లమన్నాడు టీడీపీ నాయకులు మండ నాంచారయ్య, బొప్పా వెంకటేశ్వరరావు, తోటా ప్రసన్నాంజనేయులు, గద్దం నిరంజన్ రావు, కాగిత రాంబాబు, బాలా కుమారి, రాంబాబు, తోట హనుమ, తోట సాయి.. పలువురు గ్రామ పెద్దలు కూటమి నాయకులు పాల్గొన్నారు.

# ప్రజల అర్జీలకు వెంటనే పరిష్కారం చూపాలి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్






విజయనగరం, ఆగస్టు 18: (ప్రజాస్వామ్యం న్యూస్) జిల్లా కలెక్టర్ కార్యాలయం సమావేశ భవనం లో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి జి ఆర్ ఎస్) కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్, డి ఆర్ ఒ శ్రీనివాసమూర్తి , డిప్యూటి కలెక్టర్ లు వెంకటేశ్వర రావు, ప్రమీలా గాంధీ ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల నుండి వచ్చిన అర్జీలకు వెంటనే పరిష్కారం చూపాలని, అర్జీలపై తీసుకున్న చర్యలను నిర్ణిత గడువు లోగా అర్జీదారులకు తెలియజేయాలని అధికారులను అదేశించారు. అర్జీలు రీ ఓపెన్ కాకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లా అధికారులు వారి శాఖలకు సంబందించిన అర్జీల పరిష్కార స్థితిపై రోజువారీ సమీక్ష నిర్వహించుకోవాలన్నారు. పి.జి.ఆర్.ఎస్.కార్యక్రమంలో ప్రజలు సామాజిక, వ్యక్తిగత అంశాలపై 94 అర్జీలు అందజేశారు. వాటిలో రెవిన్యూ శాఖకు 32, డి.ఆర్.డి.ఎ. కు 12, విద్యాశాఖకు 6, మునిసిపల్ శాఖకు 3, జిల్లా పంచాయతి కి 5, విద్యుత్ శాఖకు 3, గ్రామ వార్డు సచివాలయకు 11, వైద్య ఆరోగ్య శాఖ కు 3, ఇతర శాఖలకు సంబంది%శీ%చి 19 అర్జిలను ప్రజలు అందజేశారు.

# లి జిల్లాలో నేడు, రేపు భారీ వర్షాలు

అధికారులు అప్రమత్తంగా ఉండాలి
తీర ప్రాంత, నది పరివాహక ప్రాంత ప్రజలను అప్రమత్తం చేయాలి
జిల్లా కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్



విజయనగరం, ఆగస్టు 18: ప్రజాస్వామ్యం న్యూస్/ జిల్లాలో నేడు, రేపు భారీ వర్షాలు హెచ్చరికల నేపథ్యంలో అధికారులు అప్రమత్తం గా ఉండాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అదేశించారు. జిల్లాలో వాతావరణ పరిస్థితులపై సోమవారం ఉదయం కలెక్టర్ కార్యాలయంనుండి జిల్లా, మండలం స్థాయి అధికారులతో జిల్లా కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సమీక్ష నిర్వహించారు. సమావేశం లో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అధికారులు అప్రమత్తం గా ఉండాలని, అనుమతి లేకుండా హెడ్ క్వార్టర్ విడిచి వెళ్ళకూడదని, అత్యవసర సమయంలో నిర్లక్ష్యంగా విధులు నిర్వహించే అధికారులపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. మండల ప్రత్యేక అధికారులు, మండల అధికారులు గ్రామాలలో పర్యటించాలని, క్షేత్ర స్థాయి పరిస్థితులపై వెంటనే నివేదిక సమర్పించాలని తెలిపారు. నీటి పారుదల కాలువలు పర్యవేక్షణ చేయాలని, డ్రైనేజీ వ్యవస్థ, పారిశుధ్యం పై వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజలు, మత్స్యకారులు వాతావరణ శాఖ సూచనలు పాటించాలని, ప్రజలను అప్రమత్తం చేయాలని తెలియజేసారు. ఎస్.కోట, ఎల్.కోట, వేపాడ మండలాలలో 100 మి. మి. పైగా వర్షపాతం నమోదు అయిందని, రేపటి వరకు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించిన నేపథ్యంలో అధికారులు అప్రమత్తం గా ఉండాలన్నారు. నాగావళి పరివాహక ప్రాంత సంతకవిటి, రాజాం, ఆర్. అముదాలవలస, వంగర మండలాల ప్రజలను ప్రజలను అప్రమత్తం చేయాలని, లోతట్టు ప్రాంతాల నుంచి ప్రజలను తరలించుటకు అధికారులు సిద్ధంగా ఉండాలన్నారు. మడ్డువలస రిజర్వాయర్ ఇన్ ఫ్లో, అవుట్ ఫ్లో నిలకడగా ఉందని, పరిస్థితిని నిరంతరం పర్యవేక్షణ చేయాలని అధికారులను ఆదేశించారు. నీటి పారుదల శాఖ, రోడ్డు భవనాలు, మునిసిపాలిటీ అధికారులు, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, ఐ సి డి ఎస్ అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటించి వారి శాఖలకు సంబందించి అవసరమైన వెంటనే చేపట్టాలని అదేశించారు. పంట కాలువలు రక్షణ, పట్టణాలు, గ్రామాలలో పారిశుధ్యం సక్రమంగా నిర్వహించాలని, ఎక్కడా నీరు నిలువకుండా చూడాలని తెలిపారు. తీర ప్రాంత ప్రజలను అప్రమత్తం చేయాలని, మత్స్యకారులకు వాతావరణ శాఖ సూచనలు తెలియజేయాలని, గ్రామాలలో దండోరా, మైక్ ద్వారా ప్రచారం చేయాలని పోలీస్, రెవిన్యూ, మత్స్య శాఖ అధికారులను అదేశించారు. ఎస్సీ ఎస్టీ బీసీ వసతి గృహాలు పర్యవేక్షణ అధికారులు జాగ్రత్తగా ఉండాలని ఆహారం, నీరు కలుషితం కాకుండా చూడాలని, విద్యుత్ లీకేజీ లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని హెచ్చరించారు. వాగులు, వంకలు పొంగే ప్రమాదం ఉన్నందున ప్రజలు వాటిని దాటకుండా కట్టడి చేయాలని తెలిపారు.

# ఆరోగ్యానికి సంజీవిని ఈ పండు.. వారానికి ఒక్కసారి తిన్నా ఆ సమస్యలకు ఛూమంత్రమే..



కివి పండులో ఎన్నో పోషకాలతో పాటు ఔషధ గుణాలు దాగున్నాయి.. రోజుకు ఒక కివి పండు తినడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు పొందవచ్చు.. కివి పండ్లలో మన శరీరానికి మేలు చేసే అనేక పోషకాలు పుష్కలంగా ఉన్నాయి. ఈ పండ్లలో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. కివి పండ్లలో ఉండే విటమిన్ సి రోగనిరోధక శక్తిని బలపరుస్తుంది.కివి పండులో ఎన్నో పోషకాలతో పాటు ఔషధ గుణాలు దాగున్నాయి.. రోజుకు ఒక కివి పండు తినడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు పొందవచ్చు.. కివి పండ్లలో మన శరీరానికి మేలు చేసే అనేక పోషకాలు పుష్కలంగా ఉన్నాయి. ఈ పండ్లలో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. కివి పండ్లలో ఉండే విటమిన్ సి రోగనిరోధక శక్తిని బలపరుస్తుంది. ఇది కాలానుగుణ వ్యాధుల నుండి రక్షిస్తుందని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. కివి పండులో విటమిన్లు సి, కె, ఇ, ఫోలేట్, పొటాషియం, ఫైబర్ వంటి పోషకాలు అధికంగా ఉంటాయి. ఇవి రోగనిరోధక వ్యవస్థను బలోపేతం చేయడానికి, గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి, జీర్ణక్రియకు సహాయపడతాయి.కివి పండ్లు తినడం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలు..కివి పండ్లు తినడం వల్ల జీర్ణవ్యవస్థ పనితీరు మెరుగుపడుతుంది. జీర్ణవ్యవస్థ ఆరోగ్యంగా మారడంతోపాటు.. ప్రేగులు శుభ్రపడతాయి. ఈ పండ్లు తినడం వల్ల మన శరీరంలో మంచి బ్యాక్టీరియా పెరుగుతుంది. ఇది జీర్ణవ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. ఇది గ్యాస్, ఆమ్లత్వం, మలబద్ధకం నుండి ఉపశమనం కలిగిస్తుంది.కివి పండ్లలో ఆక్టినిడిన్ అనే ఎంజైమ్ ఉంటుంది. ఇది మనం తినే ఆహారంలోని ప్రోటీన్లను జీర్ణం చేయడంలో సహాయపడుతుంది. కివి పండ్లలో పొటాషియం పుష్కలంగా ఉంటుంది. ఇది శరీరంలో రక్త సరఫరాను మెరుగుపరుస్తుంది.. ఇంకా బిపిని నియంత్రించి అధిక రక్తపోటును తగ్గిస్తుంది.ఈ పండ్లలో యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి గుండెను ఆక్సీకరణ ఒత్తిడి నుండి రక్షిస్తాయి. దీనివల్ల గుండెపోటు ప్రమాదం తగ్గుతుంది. కివి పండ్లలోని ఫైబర్ శరీరంలో కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గిస్తుంది.కొలెస్ట్రాల్ ఎక్కువగా ఉన్నవారు ప్రతిరోజూ కివి పండు తినడం ద్వారా ఈ సమస్య నుంచి బయటపడవచ్చు. కివి పండ్లలో విటమిన్ సి కూడా పుష్కలంగా ఉంటుంది. ఇది మన శరీరంలో కొల్లాజెన్ ఉత్పత్తికి సహాయపడుతుంది. ఇది చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడుతుంది.కివి పండ్లలో విటమిన్ ఇ కూడా పుష్కలంగా ఉంటుంది. ఇది చర్మాన్ని ఆక్సీకరణ ఒత్తిడి నుండి రక్షిస్తుంది. ఇది చర్మ కణాలకు నష్టం జరగకుండా నిరోధిస్తుంది. ఫలితంగా, చర్మంపై వృద్ధాప్య సంకేతాలు ఉండవు. చర్మం ఎల్లప్పుడూ ప్రకాశవంతంగా, యవ్వనంగా కనిపిస్తుంది.కంటి ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది..కంప్యూటర్లు, ల్యాప్‌టాప్‌లు, మొబైల్ ఫోన్‌లను నిరంతరం ఉపయోగించడం వల్ల కళ్ళపై చాలా ఒత్తిడి పడుతుంది. కంటి చూపు దెబ్బతింటుంది. అటువంటి పరిస్థితిలో, కివి పండు తినడం కళ్ళకు చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. కివి పండులో లభించే విటమిన్లు %-% ఖనిజాలు రక్త ప్రసరణను మెరుగుపరుస్తాయి. ఇది కళ్ళకు సరైన రక్త ప్రసరణను నిర్ధారిస్తుంది. ఇది ఆప్టిక్ నరాలను బలపరుస్తుంది. కంటి దృష్టిని మెరుగుపరుస్తుంది.కివి పండులో విటమిన్ ఎ పుష్కలంగా ఉంటుంది. ఇది కంటి అలసటను నివారిస్తుంది. కివి పండులో రాగి పుష్కలంగా ఉంటుంది. ఇది కంటి నరాల ఆరోగ్యానికి అవసరమైన పోషకం. ఇది కంటిశుక్లాలను నివారిస్తుంది. కివి పండులో విటమిన్ సి %-% యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇది కళ్ళలో చికాకు, వాపు, ఎరుపును నివారిస్తుంది. కివి పండు తినడం వల్ల మధుమేహ వ్యాధిగ్రస్తులలో దృష్టి సమస్యలు కూడా తగ్గుతాయి..

# ఓరీ దేవుడో ఇదేం రోగంరా సామీ.. క్యాన్సర్ కంటే డేంజర్.. నీళ్లు తాగితే విషంగా మారుతుంది..!




మనం చిన్నప్పటి నుంచి వింటున్నాం.. నీళ్లు ఎంత ఎక్కువగా తాగితే అది మన ఆరోగ్యానికి అంత మంచిదని. ఉదయం ఖాళీ కడుపుతో నీళ్లు తాగడం, గంటకోసారి కొద్దికొద్దిగా నీళ్లు తాగడం, ఇవన్నీ ఇప్పుడు మన ఆరోగ్యకరమైన జీవనశైలిలో భాగమయ్యాయి. కానీ ఎక్కువ నీళ్లు తాగడం వల్ల అది మన శరీరంలో విషంగా మారే పరిస్థితి ఉందని చెబితే? అవును, జీవ మనుగడకు అవసరమైనదిగా భావించే నీరు కూడా కొన్ని సందర్భాల్లో ప్రాణాంతకం కావచ్చు అంటున్నారు ఆరోగ్య నిపుణులు. అదేలాగో ఇక్కడ తెలుసుకుందాం...శరీరాన్ని హైడ్రేటెడ్ గా ఉంచడానికి నీరు త్రాగటం అవసరం. కానీ, ప్రతిదానికీ ఒక పరిమితి ఉంటుంది. ఆలోచించకుండా నీరు త్రాగడం వల్ల హైపోనాట్రేమియా వంటి తీవ్రమైన ప్రాణాంతక వ్యాధులు కూడా వస్తాయని నిపుణులు చెబుతున్నారు. శరీరంలో సోడియం స్థాయి అధికంగా ఉండటం వల్ల వ్యక్తి అపస్మారక స్థితిలోకి వెళ్లే లేదా కోమాలోకి వెళ్లే తీవ్రమైన వ్యాధి ఉంది. ఈ వ్యాధి ఏమిటి, నివారణకు నివారణలు ఏమిటి, ఇక్కడ మనం ఇక్కడ తెలుసుకుందాం..ఏ వ్యాధిలో నీరు విషంగా మారుతుంది?వైద్య పరిభాషలో హైపోనాట్రేమియా అని పిలువబడే వ్యాధిలో ఎక్కువ నీరు త్రాగడం ఆరోగ్యానికి ప్రాణాంతకం కావచ్చు. ఇది శరీరంలో ఉప్పు పరిమాణం అసాధారణంగా తగ్గే వైద్య అత్యవసర పరిస్థితి. దీని వలన కణాలు, ముఖ్యంగా మెదడు కణాలు ఉబ్బుతాయి. ఇది ప్రమాదకరమైనదిగా మారుతుంది. శరీర ద్రవాల సమతుల్యతను, కండరాల సరైన పనితీరును కాపాడుకోవడంలో సోడియం ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. కానీ, ఒక వ్యక్తి ఎక్కువ నీరు త్రాగినప్పుడు, శరీరంలో నీటి పరిమాణం పెరగడం వల్ల సోడియం పలుచబడి తగ్గుతుంది.ఇవి కూడా చదవండి తీవ్రమైన సందర్భాల్లో స్పృహ కోల్పోవడం లేదా కోమానివారణ చర్యలు ఈ ప్రమాదకరమైన వ్యాధిని నివారించడానికి బలవంతంగా కాకుండా, దాహానికి అనుగుణంగా నీరు త్రాగాలి. ఒకేసారి ఎక్కువ నీరు త్రాగవద్దు, రోజంతా తక్కువ పరిమాణంలో త్రాగాలి. ఆడుతున్నప్పుడు లేదా భారీ శారీరక వ్యాయామం చేస్తున్నప్పుడు, , నిమ్మరసం లేదా కొబ్బరి నీరు వంటి ఎలక్ట్రోలైట్లను తీసుకోండి. మూత్రపిండాలు లేదా గుండె జబ్బులు ఉన్నవారు వైద్యుడిని సంప్రదించిన తర్వాతే నీరు త్రాగాలి.

# మీకు తెలుసా..? మూత్రపిండాలు అద్భుతంగా పనిచేయాలంటే రోజుకు ఎంత నీరు తాగాలంటే..

శరీరంలోని అతి ముఖ్యమైన అవయవాలలో కిడ్నీలు ఒకటి.. మూత్రపిండాలు రక్తాన్ని శుభ్రపరచడానికి.. విషాన్ని తొలగించడానికి పనిచేస్తాయి.. కిడ్నీల ఆరోగ్యం క్షీణించినట్లయితే అనేక తీవ్రమైన సమస్యలు తలెత్తుతాయి. అటువంటి పరిస్థితిలో, కిడ్నీని ఆరోగ్యంగా ఉంచడానికి నీటిని సులభమైన.. అత్యంత ప్రభావవంతమైన మార్గంగా పరిగణిస్తారు. కిడ్నీ ఆరోగ్యం కోసం రోజూ ఎంత నీరు తాగాలి..? నిపుణులు ఏం చెబుతున్నారో తెలుసుకుందాం..మన శరీరంలో మూత్రపిండాలు చాలా ముఖ్యమైన భాగం.. ఇవి నడుము క్రింద వెన్నెముకకు రెండు వైపులా ఉంటాయి.. వాటి ఆకారం కిడ్నీ బీన్స్ లాగా ఉంటుంది.. అవి శరీరానికి ఫిల్టర్‌గా పనిచేస్తాయి. మూత్రపిండాలు రక్తాన్ని శుభ్రపరుస్తాయి.. విషపూరిత పదార్థాలు, అదనపు నీటిని మూత్రం రూపంలో శరీరం నుంచి తొలగిస్తాయి. ఇది మాత్రమే కాదు, ఇది శరీరంలోని ఖనిజాలు, ఎలక్ట్రోలైట్ల సమతుల్యతను కాపాడుతుంది. అలాగే, ఇది రక్తపోటును నియంత్రించడంలో సహాయపడుతుంది. ఎర్ర రక్త కణాలను తయారు చేయడంలో కూడా పాత్ర పోషిస్తుంది. మూత్రపిండాలు సరిగ్గా పనిచేయకపోతే, శరీరంలో విషపదార్థాలు పేరుకుపోవడం ప్రారంభమ

# నందిపాటి బిందుమాధవి కుమారుని వివాహ వేడుకలో పాల్గొన్న దేవభక్తుని చక్రవర్తి



(ప్రజాస్వామ్యం) పెనమలూరు నియోజకవర్గం

18/8/25పెనమలూరు నియోజకవర్గ0 వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం అధ్యక్షురాలు, కుందేరు – ఎంపీటీసీ సభ్యురాలు, శ్రీమతి నందిపాటి బిందుమాధవి కుమారుని వివాహ వేడుకలో పాల్గొని వధువరులని ఆశీర్వదించిన పెనమలూరు నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త దేవభక్తుని చక్రవర్తిమరియు వైయస్సారకాంగ్రెస్ పార్టీ నాయకులు. పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు

## యువతిని నమ్మించి మోసగించిన కేసులో నిందితుడికి 1సం. ఖైదు

### - విజయనగరం మహిళా పిఎస్ డిఎస్పీ ఆర్.గోవిందరావు



(ప్రజాస్వామ్యం న్యూస్)విజయనగరం మహిళా పోలీసు స్టేషనులో 2023 సంవత్సరంలో నమోదైన పోక్సో కేసులో నిందితుడువిజయనగరం పట్టణం, కొత్తపేటకు చెందిన దశమంతుల లక్ష్మణరావు (22సం.లు)కు విజయనగరం పోక్సో కోర్టు ప్రత్యేక న్యాయమూర్తి శ్రీమతి కే. నాగమణి గారు ఒక సంవత్సరం జైలు శిక్ష, రూ.1000/- లు జరిమానా విధిస్తూ ఆగష్టు 18న తీర్పు వెల్లడించినట్లుగా విజయనగరం మహిళా పిఎస్ డిఎస్పీ ఆర్.గోవిందరావు తెలిపారు.విజయనగరం పట్టణం కొత్తపేటకు చెందిన దశమంతుల లక్ష్మణరావు అనే వ్యక్తి 2023 సంవత్సరంలోపట్టణానికి చెందిన ఒక మైనరు బాలికను వెంటపడుతూ నమ్మించి పెండ్లి చేసుకుంటానని మోసం చేసినట్లు, లైంగికనేరానికి పాల్పడ్డాడని విజయనగరం మహిళా పోలీసు స్టేషన్లో ఫిర్యాదు చేయగా అప్పటి ఎస్ఐ కె.టి.ఆర్ లక్ష్మి కేసు నమోదు చేసారన్నారు. ఈ కేసులో అప్పటి డిఎస్పీ ఎం. వెంకటేశ్వర్లు దర్యాప్తు చేసి, నిందితుడిని అరెస్టు చేసి, న్యాయస్థానంలో అభియోగ పత్రం దాఖలు చేసారన్నారు. అనంతరం ఈ కేసులో విజయనగరం మహిళా పోలీసు డిఎస్పీఆర్.గోవిందరావు సకాలంలో సాక్షులను, ఆధారాలను న్యాయ స్థానంలో ప్రవేశపెట్టగా, ఫిర్యాదిని నిందితుడు పెండ్లి చేసుకుంటానని నమ్మించి, మోసగించినట్లుగా రుజువు కావడంతో స్పెషల్ జడ్జి ఫర్ పోక్సో కోర్టు శ్రీమతి కె.నాగమణిగారు నిందితుడు దశమంతుల లక్ష్మణరావుకు ఒక సంవత్సరం కారాగారం మరియు రూ.1000/-ల జరిమానా విధిస్తూ తీర్పు వెల్లడించారన్నారు. ఈ కేసులో బాధితురాలికి రూ.25 వేలును పరిహారంగా మంజూరు చేస్తూ పోక్సో కోర్టున్యాయమూర్తి తీర్పును వెల్లడించారన్నారు. నిందితుడిపై నేరం నిరూపణ అయ్యే విధంగా పోలీసువారి తరుపున పబ్లిక్‌ప్రాసిక్యూటరు మెట్ట ఖజానారావు వాదనలు వినిపించగా, కేసును అప్పటి డిఎస్పీ ఎం. వెంకటేశ్వర్లు దర్యాప్తు చేయగా, కోర్టు కానిస్టేబుల్ జి.సూరప్పు నాయుడు, సి.ఎం.ఎస్. హెడ్ కానిస్టేబులు సిహెచ్. రామకృష్ణ సాకులను సకాలంలో కోర్టులో హాజరుపర్చారని మహిళా పిఎస్ డిఎస్పీ ఆర్.గోవిందరావు తెలిపారు.

## కొమ్మాది చెరువును సందర్శించిన గంటా



ప్రజాస్వామ్యం న్యూస్ జీవీఎంసీ 6 వ వార్డు పరిధిలోని కొమ్మాది చెరువును భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవి రావు తో కలిసి సోమవారం సందర్శించారు. అభివృద్ధి చెందిన ప్రాంతంలో ఉన్న చెరువులో వర్షపు నీరు నిల్వ ఉండేలా తగిన చర్యలు తీసుకోవాలని జోన్ 2 ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శాంతిరాజును ఎమ్మెల్యే ఆదేశించారు. నీరు చెరువులోకి పారడానికి ఏర్పడిన అడ్డంకులను తొలగించాలని చెప్పారు. టూరిస్టుల కోసం బోటింగ్ సదుపాయం కల్పించే ప్రతిపాదన చేయాలని సూచించారు. చెరువు చుట్టూ వాకింగ్ ట్రాక్ నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. జోనల్ కమిషనర్ కనక మహాలక్ష్మి, నాయకులు దాసరి శ్రీనివాస్, పిల్లా వెంకట్రావు, మొల్లి లక్ష్మణరావు, మాన్యాల సోంబాబు, కె.అచ్యుతరావు తదితరులు పాల్గొన్నారు.

## కానిస్టేబుళ్ళుగా ఎంపికైన అభ్యర్థులు ఈ నెల 20న హాజరుకావాలి

### - విజయనగరం జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, ఐపిఎస్



(ప్రజాస్వామ్యం న్యూస్)

విజయనగరం పోలీసు పరేడ్ గ్రౌండులో కానిస్టేబుళ్ళ ఉద్యోగాల ఎంపిక ప్రక్రియకు హాజరై, సివిల్, ఎపిఎస్పీ ఉద్యోగాలకు ఎంపికైన పురుష, మహిళా అభ్యర్థులు ఈ నెల 20న జిల్లా పోలీసు కార్యాలయం వద్ద ఉదయం 8గంటలకు హాజరుకావాలని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, ఐపిఎస్ ఆగస్టు 18న ఒక ప్రకటనలో కోరారు.జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, ఐపిఎస్ మాట్లాడుతూ – విజయనగరం పోలీసు పరేడ్ గ్రౌండులో సెలక్షన్స్ ప్రక్రియకు హాజరై, ఎపిఎస్పీ, సివిల్ విభాగాల్లో ఎస్.సి.టి.పి.సి.లుగా తుది రాత పరీక్షలో ఎంపికైన పురుష, మహిళా అభ్యర్థులు జిల్లా పోలీసు కార్యాలయం వద్ద ఈ నెల 20న ఉదయం 8గంటలకు హాజరుకావాలన్నారు. అభ్యర్థులు సెలక్షన్ ప్రక్రియలో అప్లికేషనుతో జతపర్చిన ధృవ పత్రాల ఒరిజినల్ సర్టిఫికేట్స్ ను, గెజిటెడ్ అధికారితో అటెస్టేషను చేయించిన మూడు సెట్ల జెరాక్స్ కాపీలను, మూడు పాస్పోర్టు సైజ్ కలర్ ఫోటోలను తీసుకొని రావాలన్నారు. జిల్లాలో నిర్వహించిన సెలక్షన్ ప్రక్రియకు హాజరైన అభ్యర్థుల్లో 723మంది అభ్యర్థులు వివిధ జిల్లాల్లో సివిల్, ఎపిఎస్పీ బెటాలియన్స్ ఎస్.సి.టి.పోలీసు కానిస్టేబుళ్ళుగా ఎంపికయ్యారని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తెలిపారు.